

# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 5 నవంబర్ 2025 | 16 పేజీలు







2లో

## మైనింగ్ మాఫియాకు ప్రభుత్వ శాఖల

# సహకారం

**నో ట్యాక్స్.... అయినా క్లీన్ చీట్ .. వందల కోట్ల జరిమానా కట్టించేది ఎవరు**

సామాన్యుడు పైసా పైసా కూడబెట్టి బ్యాంకులో దాచుకుంటే కేవైసి చేయించాలి. లేదంటే అకౌంట్ బ్లాక్ చేస్తారు.అదే ధనవంతుల అకౌంట్ లకు ఏ కేవైసి అవసరం ఉండదు. ఇదంతా ఎందుకు అనుకుంటున్నారా... అక్కడికే వస్తున్నాం.. టాక్స్ చెల్లించి డబ్బులు కూడబెట్టుకుంటే తప్పు.. నల్లధనం ఎంతయినా దాచుకోవచ్చు. ప్రభుత్వాలను పక్కదారి పట్టించి.. పన్నులు ఎగ్గొట్టి .. కోట్లు సంపాదించారని కేంద్ర,రాష్ట్ర దర్యాప్తు సంస్థలు చెప్పినా కనీసం లెక్కలు అడిగే దిక్కుండదనే ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వానికి కట్టాల్సిన నిధులు స్థానికంగా చెల్లించాల్సిన సీనరేజీ ఫీజులు,రవాణా చేస్తే కట్టాల్సిన పన్నులు ఇవేవీ లేకుండానే వేలకోట్ల వనరులు దేశం సరిహద్దులు దాటిపోయాయి. కష్టపడి సంపాదించిన ప్రతి ఒక్కరూ నిజాయితీగా పన్నులు కడుతుంటే ప్రభుత్వాన్ని మోసం చేసి కోట్లకు పడగలెత్తిన గ్రానైట్ మాఫియా మాత్రం టాక్స్ లు ఎగ్గొట్టి దర్జాగా తిరుగుతున్నారు. ఏళ్ల తరబడిగా సీనరేజీ ఫీజు, జిఎస్టి పన్నులు కట్టకుండా దర్జాగా తిరుగుతున్న గ్రానైట్ వ్యాపారులపై ఎలాంటి చర్యలు తీసుకోలేని ప్రభుత్వ వ్యవస్థల పనితీరుపై కథనం...

**కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త:**

## టీచర్ మందలించాడని..

# గడ్డి మందు తాగిన విద్యార్థులు..

2లో

**చావు బతుకుల మధ్య ఆసుపత్రిలో చేరిక.. వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరలింపు..**





**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** విద్యబద్దులు చెప్పే గురువు మందలించాడని ఇద్దరు విద్యార్థులు గడ్డి మందు విషంతాగి ప్రభుత్వ బాస్ పాఠశాలలో ఆత్మహత్యయత్నానికి పాల్పడిన సంఘటన జమ్మికుంట పట్టణాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. తెలంగాణ రాష్ట్రంలో " బాస్ " అంటేనే బంగారు గుడ్లు పెట్టే పాఠశాలలుగా మారాయి. బెస్ట్ అవలెబుల్ స్కూల్ అన్న పదాన్ని తుంగలో తొక్కి. బాస్ పథకం కింద ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు ప్రతియేట రాష్ట్రంలో వందలాది కోట్ల రూపాయలు దండుకుంటున్నాయి. ఎస్సి, ఎస్టి విద్యార్థులు ఈ పథకానికి అర్హులు. ప్రైవేట్ పాఠశాల యాజామాన్యాల పనితీరు సక్రమంగా లేక విద్య బోదించే ఫ్యాకల్టీ లేక, అంతకుమించి సర్కారు ఇచ్చిన మెనును తుంగలో తొక్కించారు, దపడంతో భోజనాలు పెట్టడంతో ఈ బెస్ట్ అవలెబుల్ స్కూల్‌ల కింద ఎంపికైన విద్యార్థులు పాఠశాలలో ఉండకుండా సంవత్సరానికి మూడు సార్లు (క్వాటర్లీ, హాఫ్ ఈయర్లి, ఈయర్లి) పరీక్షలు రాయడానికి వచ్చి ఇంటి వద్ద వారి సొంత పనులు చేసుకుంటున్నారు. దంచిన తల్లికి.. బుక్కిందే కూలీ అన్నట్లుగా సర్కారు సొమ్ము ఒక్కొక్క పాఠశాలకు కోటి 50లక్షల నుండి మూడు కోట్ల వరకు వస్తే ఈయేడు లేకుంటే.. వచ్చేయేడు ఎప్పటికైన విద్యాశాఖ అధికారుల ముదుపులు పోను.. బాస్ పాఠశాలల యాజమాన్యాలకు ఈ స్కీం బంగారు గుడ్లు పెట్టే బాతులాగా మారిపోయాయి. **పూర్తి వివరాలు 2లో**

## కార్తీక మాసం.. కొండంత భక్తులు

జై శ్రీరామ్.. జై హనుమాన్‌తో మార్మోగిన కొండగట్టు

**అంజన్న సన్నిధికి పోటెత్తిన భక్తులు**



2లో

# ట్రాక్టర్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు

## 15 మందికి తీవ్ర గాయాలు.. రేణికుంటలో ఘటన

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంటలో మంగళవారం వేకువ జామున రాజీవ్ రహదారి పై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానికులు పోలీస్ లు తెలిపిన వివరాల ప్రకారం వడ్ల బస్తాల లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ ను హైదరాబాద్ నుండి మెట్టుపల్లి కి వెళుతున్న ఆర్టీసీ బస్సు ఢీ కొనటం తో బస్సులో ఉన్న 15 మందికి తీవ్ర గాయాలయ్యాయి.



2లో

## మైనింగ్ మాఫియాకు

# ప్రభుత్వ శాఖల సహకారం

## నో ట్యాక్స్.... అయినా క్లీన్ చీట్

## వందల కోట్ల జరిమానా కట్టించేది ఎవరు

**కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త:**

సామాన్యుడు పైసా పైసా కూడబెట్టి బ్యాంకులో దాచుకుంటే కేవైసి చేయించాలి. లేదంటే అకౌంట్ బ్లాక్ చేస్తారు.అదే ధనవంతుల అకౌంట్ లకు ఏ కేవైసి అవసరం ఉండదు. ఇదంతా ఎందుకు అనుకుంటున్నారా... అక్కడికే వస్తున్నాం... టాక్స్ చెల్లించి డబ్బులు కూడబెట్టుకుంటే తప్పు.... నల్లధనం ఎంతయినా దాచుకోవచ్చు.ప్రభుత్వాలను పక్కదారి పట్టించి... పన్నులు ఎగ్గొట్టి ..... కోట్లు సంపాదించారని కేంద్ర,రాష్ట్ర దర్యాప్తు సంస్థలు చెప్పినా కనీసం లెక్కలు అడిగే దిక్కుండదనే ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వానికి కట్టాల్సిన నిధులు స్థానికంగా చెల్లించాల్సిన సీనరేజీ ఫీజులు,రవాణా చేస్తే కట్టాల్సిన పన్నులు ఇవేవీ లేకుండానే వేలకోట్ల వనరులు దేశం సరిహద్దులు దాటిపోయాయి.కష్టపడి సంపాదించిన ప్రతి ఒక్కరూ నిజాయితీగా పన్నులు కడుతుంటే ప్రభుత్వాన్ని మోసం చేసి కోట్లకు పడగలెత్తిన గ్రానైట్ మాఫియా మాత్రం టాక్స్ లు ఎగ్గొట్టి దర్జాగా తిరుగుతున్నారు. ఏళ్ల తరబడిగా సీనరేజీ ఫీజు, జీఎస్టీ పన్నులు కట్టకుండా దర్జాగా తిరుగుతున్న గ్రానైట్ వ్యాపారులపై ఎలాంటి చర్యలు తీసుకోలేని ప్రభుత్వ వ్యవస్థల పనితీరుపై కథనం...

### అడ్డగోలు అనుమతులు....అడ్డదారిలో నిధులు:

సాధారణంగా భూగర్భ వనరులను కాపాడేందుకు గనులు,భూగర్భ శాఖ ఏర్పాటు చేయబడింది.ఇసుక,గ్రానైట్,బొగ్గు లాంటి భూమిలో పుట్టిన వనరులను తీసేందుకు పరిమితులకు లోబడి ఈ శాఖ అనుమతి ఇస్తుంది.అయితే దరఖాస్తు చేసుకున్న అందరికీ కాకుండా నిబంధనలకు లోబడి వనరులు తీసేవారికి కేటాయిస్తారు.కానీ కరీంనగర్ జిల్లాలో గ్రానైట్ అనుమతులకు ఈ నిబంధనలు ఏవి పనిచేయవు అనే విమర్శలు లేకపోలేదు. ఎప్పుడో కంకర క్వారీ కోసం దరఖాస్తు చేసుకుంటే గ్రానైట్ రాయి అని తెలియడంతో కన్నేసిన మైనింగ్ మాఫియా రాష్ట్రాలు దాటి వచ్చి జిల్లాలో వ్యాపారం మొదలు పెట్టారు. కొండలు గుట్టలు కొనుగోలు చేసి రాయి వెలికి తీసేందుకు అనుమతి పొంది స్థానిక వ్యవసాయ భూములను కూడా వారి ఆధీనంలోకి తీసుకుంది. వ్యాపారం పెరిగింది,వ్యాపారులు పెరిగారు.. ఫలితంగా అక్రమ దారులు మొదలయ్యాయి. ఒకరిని మించి ఒకరు డబ్బు సంపాదనే లక్ష్యంగా నిబంధనలకు విరుద్ధంగా గ్రానైట్ తవ్వకాలు చేపట్టారు. ప్రభుత్వ శాఖల అనుమతి మేరకు ఉపరితలం నుంచి క్వారీలు గ్రానైట్ తీయాల్సి ఉంటుంది.కానీ క్వారీ పేరుతో అండర్ గ్రౌండ్ వరకు వెళ్లి మైనింగ్ చేస్తూ మాఫియాగా మారిపోయారు.గ్రానైట్ అనుమతుల కోసం వచ్చే దరఖాస్తులు చూసి అందులో ఉండే పెద్ద మనుషుల పేర్లు చూసి అనుమతులు ఇస్తున్న మైనింగ్ శాఖ కనీసం ఆ ప్రాంతంలో పరిశీలన చేయకుండా అనుమతులు కట్టబెడుతున్నారనే ఆరోపణలు లేకపోలేదు. ఒకవేళ అనుమతులు పొంది గ్రానైట్ వ్యాపారం నిర్వహిస్తున్న తర్వాత కూడా వ్యాపారులు ఎంత మేరకు తీస్తున్నారనేదానిపై కనీస లెక్కలు కూడా ఆ శాఖ



వద్ద లేవు,ఉండవు అని చెప్పడం ఆ శాఖ అధికారులకే చెల్లించదనే చెప్పుకోవచ్చు..వ్యాపారులు ఇచ్చే మామూళ్లకు లొంగిపోయి కనీస లెక్కలు కూడా చూడలేని అధికారులు ఎవరైనా అడిగితే మాత్రం సిబ్బంది కొరత అని కుంటి సాకులు చెబుతూ వ్యాపారుల అడుగులకు మడుగులొత్తుతున్నారు అనే ఆరోపణలు ఉన్నాయి. ఫలితంగా దశాబ్ద కాలంగా గ్రానైట్ వ్యాపారులు అక్రమ మైనింగ్ చేపట్టి లక్షలాది క్యూబిక్ మీటర్ల గ్రానైట్ రాయిని అనుమతి లేకుండా రవాణా చేసి కోట్లకు పడగలెత్తారు. దీనిపై కేంద్ర,రాష్ట్ర దర్యాప్తు సంస్థలు విచారణ చేపట్టే దాకా వ్యాపారులు పన్నులు ఎగ్గొట్టిన విషయం ప్రభుత్వాధికారులకు తెలియకుండా ఉండడం విడ్డూరంగా అనిపించక మానదు.

### కాసులు కురిపిస్తున్న రవాణా:....

భూగర్భవనరులను అనుమతించిన మేరకే వెలికి తీసి సొమ్ము చేసుకోవాల్సిన వ్యాపారులు అండర్ గ్రౌండ్ మైనింగ్ కు తెగబడడంతో పాటు రవాణా కూడా చేస్తున్నారు. లక్షలాది క్యూబిక్ మీటర్ల బండ రాయి వందల టన్నుల బరువు వేసుకొని లారీలు రహదారులపై తిరుగుతుంటే కనీసం కన్నెత్తి కూడా చూడని నిస్సహాయ స్థితిలో ఉన్న రవాణా శాఖ అధికారులు పనితీరు కూడా విచిత్రంగా అనిపించక మానదు. నిత్యం కళ్ళముందే ఓవర్ లోడ్ తో గ్రానైట్ లారీలు తిరుగుతున్న కనీసం కార్యాలయం దాటి రోడ్డు ఎక్కని రవాణా శాఖ అధికారులు కేసులు నమోదు చేయరనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎందుకంటే ఏడాది పొడుగునా ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను తమ పనితీరుతో సాధించవలసిన అధికారులు గ్రానైట్ వ్యాపారులకు జీ హుజూర్ అనడంతో కేసులు జరిమానాలు ఆఫీసుకే వచ్చి చేరుతున్నాయి. ఏ వాహనంపై కేసు చేయాలో... ఎంత జరిమానా విధించాలో కూడా వ్యాపారులకు తెలిసినంతగా రవాణా శాఖ అధికారులకు కూడా తెలియకపోయి ఉండవచ్చు. ఎందుకంటే లక్షల క్యూబిక్ మీటర్ల గ్రానైట్ రాయి జిల్లా రహదారుల వెంట వెళ్ళిందంటే ఎన్ని ఓవర్ లోడ్ కేసులు నమోదు కావాలో అంచనాకు కూడా అందదు. కానీ అనుమతి లేకుండా పన్నులు కట్టకుండా గ్రానైట్ రవాణా చేశారని దర్యాప్తు సంస్థలు తేట తెల్లం చేసిన... మరి ఆ దశాబ్ద కాలంలో అనుమతి లేకుండా పన్నులు కట్టకుండా ఆ గ్రానైట్ రాయి మూడు జిల్లాల సరిహద్దులు దాటి ఎలా వెళ్ళిందో రవాణా శాఖ అధికారులే సమాధానం చెప్పాలి.ఏది ఏమైనప్పటికీ కోట్లు పెట్టి వ్యాపారం చేసి వేల కోట్లు సంపాదించి వందల కోట్లు ప్రభుత్వానికి ఎగనామం పెట్టిన మైనింగ్ మాఫియాపై జిల్లా ఉన్నతాధికారులు కానీ దశాబ్ద కాలంగా అధికారం లో ఉన్న ప్రభుత్వాలు కానీ చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.ఇక ఇప్పటికైనా పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి పన్నులు కట్టని వారితో పన్నులు చెల్లించేలా చర్యలు ఎవరు తీసుకుంటారో అనేది వెయ్యి డాలర్ల ప్రశ్నగా మారింది.

# కార్తీక మాసం.. కొండంత భక్తులు

## అంజన్న సన్నిధికి పోటెత్తిన భక్తులు

## జై శ్రీరామ్.. జై హనుమాన్‌తో మార్మోగిన కొండగట్టు

**మల్యాల, ప్రభాతవార్త :** కార్తీకమాసం తో పాటు శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించు కునేందుకు మంగళవారం కలిసి రావడంతో తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన మల్యాల మండలంలోని కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం భక్తుల రద్దీతో పోటెత్తింది, ఉదయం నుండే పెద్ద ఎత్తున కొండగట్టుకు రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు శ్రీ స్వామివారిని దర్శించుకునేందుకు కొండగట్టుకు తరలిరావడంతో ఒకవైపు వాహనాల రద్దీ మరోవైపు భక్తుల రద్దీతో కొండగట్టు ఆలయం పరిసరాలన్నీ రద్దీగా మారా యి, వాహనాల పార్కింగ్ స్థలంతో పాటు పై జంక్షన్ వద్ద వాహనాల రద్దీ ఏర్పడగా, పోలీస్ అవుట్ పోస్ట్ ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ ఆధ్వర్యంలో భక్తులు, వాహనాల రద్దీ క్రమబద్ధీకరించే దుకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకున్నారు, కాగా కొండగట్టుకు తరలివచ్చిన భక్తులు పుష్కరిణి లో స్నానాలు ఆచరించి శ్రీ స్వామివారి దర్శనానికి బారులు తీరారు,శ్రీ స్వామివారి దర్శనంతో పాటు శ్రీ బేతల స్వామివారి ఆలయంలో కూడా భక్తుల రద్దీ కొనసాగింది, కార్తీక మంగళవారం శుభప్రదంగా భావించిన భక్తులు శ్రీ స్వామివారి దర్శనానికి సుమారు 20 వేలకు పైగా భక్తులు తరలివచ్చినట్లు అంచనా.

# ట్రాక్టర్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు

### 15 మందికి తీవ్ర గాయాలు రేణికుంటలో ఘటన

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట లో మంగళవారం వేకువ జామున రాజీవ్ రహదారి పై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానికులు పోలీస్ లు తెలిపిన వివరాల ప్రకారం వడ్ల బస్తాల లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ ను హైదరాబాద్ నుండి మెట్టుపల్లి కి వెళుతున్న ఆర్టీసీ బస్సు ఢీ కొనటం తో బస్సులో ఉన్న 15 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ట్రాక్టర్ ను ఢీ కొట్టడం తో ట్రాక్టర్ లోడ్ తో సహా రోడ్డు క్రిందికి దూసుకెళ్ళి బోల్తా పడింది. ప్రమాదం లో ట్రాక్టర్ డ్రైవర్ ప్రాణాపాయం నుండి తప్పించుకున్నాడు.తిమ్మాపూర్ మండలం నేదునూర్ ధాన్యం కొనుగోలు కేంద్రం నుండి ధాన్యం బస్తాలు లోడ్ చేసుకొని మిల్లు కు తలిస్తుండగా బస్సు ఢీ కొన్నది. క్షతగాత్రులను ఎల్ యం డి ఎస్ ఐ శ్రీకాంత్ తన వాహనంలో కరీంనగర్ ప్రభుత్వ అస్పత్రికి తరలించారు.సంఘటన స్థలాన్ని కరీంనగర్ రూరల్ ఏసీపీ విజయ్ కుమార్, సీ. ఐ సదన్ కుమార్ పరిశీలించారు. ఇటీవల తరచు ఆర్టీసీ బస్సు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో రేణిగుంట లో మరో ప్రమాదం జరగటం సంచలనం సృష్టించింది.ఘటనకు సంబందించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎల్ఎండి పోలీసులు తెలిపారు.





# టీచర్ మందలించాడని.. గడ్డి విషం మందు తాగిన ఇరువురు విద్యార్థులు..

మొదటిపేజీ తరువాయి

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని బెస్ట్ అవలెబుల్ స్కూల్ కింద రాష్ట్ర ప్రభుత్వం స్వామి వివేకానంద (ఎస్‌వి) పాఠశాలకు గత 15సంవత్సరాల క్రితమే ఈ స్కీం వర్తింపజేసింది. ఈ పథకం కింద 165మంది విద్యార్థులు ఈ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నారు. ఏ ఒక్కరోజు కూడా ఈ పాఠశాలలో 50మంది విద్యార్థులు హాస్టల్‌లో ఉండరు. ఎక్కువ శాతం విద్యార్థులు పాఠశాల బస్సులో డే స్కాలర్‌గా వచ్చిపోతుంటారు. వీణవంక ప్రాంతానికి చెందిన ఇద్దరు రాంచరణ్, చరణ్ అనే తొమ్మిదోవ తరగతి విద్యార్థులు హాస్టల్‌లో ఉంటూ చెడు అలవాట్లకు (సిగిరెట్లు తాగడం) అలవాటు పడ్డారని పాఠశాల ఉపాధ్యాయుడు ఇద్దరు విద్యార్థులను సోమవారం ఉదయం వారిని తీవ్రంగా మందలించాడు. తెల్లవారు పేరెంట్స్‌ను తీసుకురావాలని ఉపాధ్యాయుడు భయం చెప్పడంతో ఒక్కసారిగా భయబ్రాంతులకు గురైన విద్యార్థులు సోమవారం సాయంత్రం హాస్టల్ నుండి తప్పించుకుపోయి రైతులు పంట చేన్లలో వేసే గడ్డి మందు హాఫ్ లీటర్ గడ్డి మందు (పే ఔట్) ను కొనుగోలు చేసి ఎవరికి తెలియకుండా యధావిధిగా హాస్టల్‌లోకి ప్రవేశించి, అందరితో భోజనం చేసి పడుకున్నారు. రాత్రి పొద్దుపోయాక ఇద్దరు విద్యార్థులు రాంచరణ్, చరణ్‌లు రెండు జంబో ప్లాస్టిక్ గ్లాసులలో చెరి గ్లాసేడు గడ్డి మందు పోసుకుని తాగినట్లు విద్యార్థులు ఆసుపత్రిలో విలేకరులకు తెలిపారు. ఆ తదుపరి వాంతులు కావడంతో పక్కనే ఉన్న విద్యార్థులు ఉపాధ్యాయులకు తెలపడంతో ఆ రాత్రి సంఘటన తెలుసుకున్న యాజమాన్యం హుటాహుటిన హాస్టల్ విద్యార్థులను ఆ పక్కనే ఉన్న సంజీవని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఇద్దరు విద్యార్థులు ఎమర్జెన్సీ వార్డులో చికిత్స పొందుతున్నారు. ఈ సంఘటన మంగళవారం ఉదయం జమ్మికుంట పట్టణంలో ఒక్కసారిగా దావనంలా వ్యాపించింది. అటు విద్యార్థుల తల్లిదండ్రులు ఆసుపత్రి చేరుకోగా, సంఘటన స్థలానికి హుజురాబాద్ సబ్ డివిజన్ పోలీస్ అధికారి వి మాధవి, జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ హుటాహుటిన ఆసుపత్రి చేరుకున్నారు. జరిగిన సంఘటనపై చికిత్స పొందుతున్న విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సంఘటనకు పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యం వల్లనే జరిగిందని విద్యార్థుల ఆత్మహత్య యత్నానికి యాజమాన్యమే కారణమని పలు విద్యార్థి సంఘాలు పాఠశాల ముందు బైఠాయించి ఆందోళనకు దిగారు. విద్యార్థులు చికిత్సకు స్పందిస్తున్నారని, ముందున్న ముప్పును పసిగట్టి వరంగల్ ఎంజీఎం పెద్ద ఆసుపత్రికి పంపుతున్నట్లు సంజీవని ఆసుపత్రి వైద్యులు వెల్లడించారు.



### విద్యార్థులు గడ్డి మందు కోసం హాస్టల్ నుండి బయటకి ఎలా వెళ్లారు..?

ఎస్‌వి బాస్ పాఠశాలలో కొంతమంది విద్యార్థులు చెడు అలవాట్లకు గురవుతున్నారని, తోటి విద్యార్థులు పాఠశాల యజమాన్యం దృష్టికి తీసుకురావడంతో ఆ సంబంధిత విద్యార్థులపై నిఘా పెట్టిన యాజమాన్యం ఇద్దరు విద్యార్థులు సిగరెట్ తాగుతున్నారని వారివురిని ఉపాధ్యాయులు పట్టుకుని గట్టిగా మందలించడంతో ఆ ఇద్దరు విద్యార్థులు విషంత్రాగి ఆత్మహత్య యత్నం (దురాఘతానికి) పాల్పడ్డారు. దీనితో భయభ్రాంతులకు గురైన విద్యార్థులు అదే రోజు సోమవారం సాయంత్రం బలహీనమైన ఆలోచనతో తల్లిదండ్రులు పాఠశాలకు వస్తే.. అందరి ముందు సిగ్గుపోతుందని, మనోవేదనకు గురై గడ్డి విషం మందు కొనుక్కోవడానికి బయటకు వెళ్లవచ్చారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, వార్డెన్లు, తోటి విద్యార్థులు అందరు ఉండగానే రాంచరణ్, చరణ్‌లు ఎలా బయటకు వెళ్లగలిగారు..? విద్యార్థులపైన పాఠశాల యజమాన్యానికి పర్యవేక్షణ లేదని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి.

### అవమానం భరించలేకనే గడ్డిమందు తాగారు..

ఎస్‌వి పాఠశాలలో ప్రిన్సిపల్ విద్యార్థుల అందరి ముందు బండబూతులు తిట్టి, వివరీతంగా అందరి ముందు చితకబాదడంతో అవమానం భరించలేక ఇద్దరు విద్యార్థులు గడ్డి మందు తాగారని రాంచరణ్, చరణ్‌కుమార్ తండ్రులు బండి తిరుపతి, కేతిరి శంకర్‌లు మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేసారు. తమ బిడ్డలను విచక్షణ రహితంగా తోటి విద్యార్థుల ముందు చితకబాది అవమానించిన పాఠశాల ఉపాధ్యాయులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని వారి తల్లిదండ్రులు డిమాండ్ చేసారు.

### మైనర్లకు విషపూరితమైన గడ్డిమందు ఇచ్చిన షాపు యజమాని ఎవరు..?

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిబంధనల మేరకు ఫర్టిలైజర్ షాపు యాజమాన్యాలు 21సంవత్సరాలు వయస్సు దాటని స్త్రీ, పురుషులకు క్రిమిసంహారక మందులను విక్రయించరాదన్నది.. ఫర్టిలైజర్ షాపులకు ఉండవల్సిన మొదటి నిబంధన. ఆ నిబంధనలను తుంగలో తొక్కి 14సంవత్సరాల వయస్సున్న మైనర్లకు ఎలా క్రిమిసంహారక మందులను అమ్మారన్నది. ఇక్కడ ఉత్పన్నమవుతున్న మొదటి ప్రశ్న. విద్యార్థులు కొనుగోలు చేసిన ఫర్టిలైజర్ షాపు యజమానిని విచారణ జరిపి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

### ఎస్‌వి పాఠశాలపై జిల్లా కలెక్టర్ స్వయంగా విచారణ జరపాలి..

జమ్మికుంట పట్టణంలోని స్వామి వివేకానంద (ఎస్‌వి) పాఠశాలపై బెస్ట్ అవలెబుల్ స్కూల్ స్కీం కింద గత 15సంవత్సరాలుగా ప్రతియేట ఎంతమంది విద్యార్థులను ప్రభుత్వం ఈ పాఠశాలకు కోట కేటాయించింది. ఎంతమంది విద్యార్థులు ఈ పాఠశాలలో చదివిన వివరాలు, వీరికి వచ్చిన 15సంవత్సరాల కోట్లాది రూపాయల సొమ్ముపై పాఠశాలలో జరిగిన అనేక సంఘటలనపై విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాలు గతంలో పలుమార్లు ఫిర్యాదులు చేసిన అధికారులు పట్టించుకోలేదని, ఈ పాఠశాలలో ఎస్సి, ఎస్టి విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి స్వయంగా విచారణ జరపాలని పట్టణంలోని పలు విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయి.

# చెరువు కుంటల అక్రమణాల నివారించాలని మంత్రికి లేఖ రాసిన జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



చెరువు కుంటలు హద్దులు నిర్ణయించి అక్రమాల గురి కాకుండా చూడాలని రెవెన్యూ మంత్రి శ్రీనివాసు రెడ్డి కీ మంగవరం లేఖ రాసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ చెరువులు, కుంటల హద్దుల నిర్ణయించి, భూ ఆక్రమణదారులను నిలువరింప చేస్తూ, భూగర్భ జలాలలను వృద్ధి చేయుటతోపాటు, రైతాంగానికి సాగునీటి అవసరాలకు మత్స్యకారుల ఉపాధి కల్పన చేపట్టాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఏర్పడక ముందు నుండే, తెలంగాణ ప్రాంతంలో సాగునీటి సౌకర్యాలు కల్పించుటలో భాగంగా, ప్రాధాన్యతతో, చెరువులు కుంటలు నిర్మాణం చేయడంతో ,భూగర్భ జలాలు పెరగటంతోపాటు, ప్రత్యక్షంగా కాలువల ద్వారా సాగునీటి సౌకర్యాల కల్పనతో, వ్యవసాయాన్ని ప్రోత్సహించడం జరిగింది తరువాత కాలంలో, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గాని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత ,చెరువులు, కుంటల పరిరక్షణకు ఆశించిన మేరకు శ్రద్ధ చూపకపోవడంతో , హైదరాబాద్ పూర్వ జిల్లా, ప్రస్తుత గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో గాని, చెరువులు, కుంటలు, బఫర్ జోన్‌లను కూడా పరిగణలోకి తీసుకోకుండ, ఆక్రమణలకు గురయ్యాయి ఈ మధ్య కాలంలో తెలంగాణరాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి చెరువులు, కుంటలలో ఆమ్రకణలను, అక్రమ కట్టడాలను తొలగించుటకు, హైడ్రా ఏర్పాటు చేయుటతో, కొంతమేరకు ఫలితం కనబడిందిజిల్లాలలో చెరువులు కుంటల పరిరక్షణకు ప్రధానంగా రెవెన్యూ ఇరిగేషన్ శాఖ బాధ్యత అయినప్పటికి, హైకోర్టు కూడా, చెరువులు, కుంటలు ఆక్రమణలకు గురికాకుండ రక్షించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందనే విధంగా సూచించడం జరిగింది ఈ సందర్భంగా జగిత్యాల జిల్లాకు సంబంధించి, జిల్లా కలెక్టర్ రెవెన్యూ ఇరిగేషన్ శాఖల సమన్వయంతో నిర్ణీత కాలవ్యవధిలో, చెరువులు, కుంటల హద్దులు బఫర్ జోన్ల తోపాటు నిర్ణయింపచేసి, అవి ఆక్రమణలకు గురికాకుండ, ప్రస్తుతము దాదాపు జగిత్యాల జిల్లా యావత్, ఎస్సారెస్పీ పరిధిలో ఉండటముతో ఇటు రైతాంగానికి గాని, చేపల వృత్తిపై ఆధారపడే మత్స్య కార్మికులు, గంగపుత్ర, ముదిరాజ్ కులస్తుల ఉపాధి రక్షణ కొరకు నీటి నిలువలు కాపాడుటకు, తగు చర్యలు చేపట్టటం ప్రాధాన్యత ఇవ్వగలరని భావిస్తున్న పరిస్థితులలో, సారంగాపూర్ రెవెన్యూ మండలానికి చెందిన నాగునూరు గ్రామానికి చెందిన నాగులకుంట నుండి భూ ఆక్రమణదారులు, నీటి నిలువలను తొలగింపచేయుటలో భాగంగా తూముషటర్లను ధ్వంసం చేసి, తొలగింపచేయుటతో, రైతాంగానికి సంబంధించి భూగర్భజల నీటి వనరులు తగ్గిపోవటంతోపాటు, చేపల వృత్తిపై ఆధారపడే మత్స్యకార్మికుల ఉపాధికి భంగం కలిగేవిధంగా, అట్టి చెరువులోని నీటిని తొలగింపచేయుటతో, రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకార్మికుల ఉపాధి నిమిత్తం చేపనారు విత్తన సరఫరా లక్ష్యం నీరుగారుతుందని తెలంగాణ రాష్ట్రంలో సామాజిక వెనకబాటుతనానికి గురి అవుతూ, కులవృతిపై ఆధారపడుతున్న ప్రధాన వర్గం మత్స్య కార్మికులు అటువంటి మత్స్యకార్మికుల ఉపాధి నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక సంస్థల పరిధిలోగాని, ఇరిగేషన్ రెవెన్యూ శాఖ పరిధిలో ఉన్నటువంటి చెరువులు, కుంటలు అన్నింటిపై చేపల పెంపకం కొరకు, మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు పూర్తిస్తాయిలో హక్కులు కల్పించడం జరిగింది ఈ పరిస్థితులలో, తెలంగాణ రాష్ట్రంలో జగిత్యాల జిల్లా ఆదర్శంగా మోడల్ డిస్టిక్ గా నిలిచేవిధంగా, మొత్తము జిల్లాలోని చెరువులు, కుంటల హద్దులు బఫర్ జోన్ లతోపాటు నిర్ణయింపచేవిధంగా నిర్ణీత కాలవ్యవధిలోగా పూర్తి అయ్యేవిధంగా, రెవెన్యూ ఇరిగేషన్ శాఖలను సమాయత్తం చేయుటతోపాటు, వారికి కావలసిన సర్వేయర్స్ అందుబాటులో ఉండేవిధంగా తగు చర్యలు చేపట్టాలని ఈ మధ్య నాగులకుంట లో ధ్వంసం చేయబడిన తూము షటర్లను యథావిధిగా బిగింపచేసి, నీటి నీలువకు చర్యలు చేపట్టుటతోపాటు, మత్స్యకారుల ఉపాధి నిమిత్తం, రాష్ట్ర ప్రభుత్వం మత్స్య శాఖచే పంపిణీ చేపట్టబడుతున్న చేపనారు విత్తన పంపిణీ చేపట్టుటకు, తగు చర్యలు చేపట్టాలని తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి మాజీమంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి లేఖ రాశారు

## అవినీతి జరగకుండా చేసేందుకే సామాజిక తనిఖీ

ఏపీడి సత్యనారాయణ

ఓదెల, ప్రభాతవార్త:



ఉపాధి హామీ పథకంలో అవినీతి జరగకుండా, జరిగిన అవినీతిని వెలికి తీసేందుకే సామాజిక తనిఖీ నిర్వహిస్తున్నామని ఏపీడి సత్యనారాయణ అన్నారు. ఓదెల మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మంగళవారం ఏర్పాటు చేసిన 16వ సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించారు మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలలో పనులు చేసిన వాటిపై సేకరించిన నివేదికలను ప్రజా వేదికలో వెల్లడించారు ఇందులో ఉప్పరపల్లి11062 ,కొలనూరు ,గ్రామంలో 6242 రూపాయలు రికవరీ తేల్చారు. ఈ సందర్భంగా ఏపీడి సత్యనారాయణ మాట్లాడుతూ రికార్డులు సక్రమంగా నిర్వహించడం అలాగే మొక్కల సంరక్షణలో దృష్టి పెట్టడం వంటి అంశాలపై సూచనలు చేశారు. ఉపాధి హామీ పథకంలో అవినీతి జరగకుండా, జరిగిన అవినీతిని వెలికి తీసేందుకే సామాజిక తనిఖీ నిర్వహిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో డివిఓ కొమురయ్య, అంబుడ్స్ మెన్ శరత్ కుమార్, జేక్యూసి హరికృష్ణ, ఎస్ఆర్పి మోనిక, మరియు ఎంపీడీవో తిరుపతి, ఎంపీఓ షబ్బీర్ పాష, ఏపీవో రమేష్, ఈసీలు, టిఏలు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు

## భూసార పరీక్షలపై రైతులకు అవగాహన

జూలపల్లి, ప్రభాతవార్త:



వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, వ్యవసాయ శాఖ డైరెక్టర్ బీ. గోపి ఆధ్వర్యంలో తేలుకుంట రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులకు భూసార పరీక్ష యొక్క అవశ్యకత గురించి వివరించడం జరిగింది. జూలపల్లి మండలంలో మొత్తం 4088 భూసార పరీక్ష పత్రాలను రైతులకు అందజేశారు. ఆయిల్ పామ్ సాగు యొక్క యాజమాన్య పద్ధతులు, మెళకువల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బి. శ్రీనివాస్, వ్యవసాయ సహాయ సంచాలకులు( ఏడిఏ) ఎం. శ్రీనాథ్, మండల వ్యవసాయ అధికారిణి టి. ప్రత్యూష, ఏఈవోలు జి. కిరణ్మయి, డి. శ్రీవాణి, టి. రాకేష్, ఏఎంసి వైస్ చైర్మెన్ కొమ్మ పోచాలు యాదవ్, డైరెక్టర్ గంగిపెల్లి చుక్కయ్య, రైతులు పాల్గొన్నారు.


## పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వడంలో నిరక్ష్యం

◆ అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ప్రభుత్వం పూర్తి చేయాలి

◆ సిపిఐఎం జిల్లా కమిటీ సభ్యులు కల్లెపల్లి అశోక్ డిమాండ్

పెద్దపల్లి, ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటి వరకు కూడా గత ప్రభుత్వం నిర్మించిన ఇండ్లను కూడా పూర్తిస్థాయిలో పనులను పూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వ లేదని సిపిఐఎం జిల్లా కమిటీ సభ్యులు కల్లెపల్లి అశోక్ అన్నారు. పెద్దపల్లి రాంపల్లి వద్ద నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను సిపిఐఎం నాయకులు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు ఒక లబ్ధిదారుడు డబుల్ బెడ్ రూమ్ ఇంట్లో నివాసం ఉండాలంటే సొంతంగా లక్ష నుండి రెండు లక్షల 50 వేల వరకు డబ్బులు చెల్లించి ఇంటి పనులు చేపించుకోవాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి లబ్ధిదారులు పూర్తిగా ఇంటి లోపల ఉండే విధంగా పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే రోడ్డు సౌకర్యం, నీటి సౌకర్యం, డ్రైనేజ్ సౌకర్యం కూడా పూర్తిస్థాయిలో పనులు కాలేదని, వెంటనే పూర్తి చేయాలన్నారు. లేని పక్షంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులను పోగుచేసి పోరాటాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సీపెల్లి రవీందర్, కుమ్మరి నవీన్, అది కృష్ణ, శంకర్, తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

## స్వగ్రామానికి చేరిన గల్ఫ్ కార్మికుడి మృతదేహం

రుద్రంగి ప్రభాతవార్త:





రుద్రంగి మండలకేంద్రానికి చెందిన మర్రిపెల్లి సతీష్ అనే వ్యక్తి ఉపాధి కోసం గత కొన్ని సంవత్సరాలుగా గల్ఫ్ దేశానికి వెళ్లి కుటుంబాన్ని పోషించుకుంటున్న తరుణంలో గుండెపోటు వచ్చి గత నాలుగు రోజుల క్రితం మస్కట్ దేశంలో మరణించాడు. గుండెపోటుతో సతీష్ మరణించిన సమాచారం కుటుంబ సభ్యులకు తెలియడంతో అతని భార్య కొడుకు కూతురు ఆర్తనాదాలు మిన్నంటాయి. మంగళవారం సతీష్ మృతదేహం స్వగ్రామానికి చేరడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. తన భర్త గల్ఫ్ వెళ్లి అప్పులు తీర్చి క్షేమంగా ఇంటికి తిరిగివస్తాడు అనుకున్న సతీష్ భార్యకు కన్నీళ్లే మిగిలాయి. అలాగే తమ నాన్న క్షేమంగా ఇంటికి వస్తాడు అని ఎదురుచూసిన సతీష్ పిల్లల పరిస్థితి దయనీయంగా మారింది తండ్రి సేవ పేటికపై చిన్నారులు ఏడుస్తూ రోదించిన తీరు చూసి గ్రామస్తులు కంటతడి పెట్టారు. గల్ఫ్ లో మరణించిన సతీష్ కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా దాతల పరంగా ఆదుకోవాలని కోరారు.

## మతిస్థిమితంలేని వృద్ధుడు ప్రాజెక్ట్ లో పడి మృతి


నిజామాబాద్ వాసిగా గుర్తింపు

కోనరావుపేటరూరల్, ప్రభాత వార్త:



కోనరావుపేట మండలం మల్కాపేట ప్రాజెక్టు లో నిజామాబాద్ గ్రామానికి చెందిన బద్దెపురి నారాయణ (80) అనే మతి స్థిమితంలేని వృద్ధుడు పడి మృతి చెందినట్లు ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపారు. ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం.. గత నెల 31న రాత్రి సమయంలో ఇంట్లోనుండి వెళ్ళిపోయి, కనబడటం లేదని అతని కొడుకు సోమవారం న పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వడంతో ఇవ్వగా మిస్సింగ్ కేసు నమోదు చేశామన్నారు. నారాయణ గురించి వెతుకుతున్న సందర్భంలో మంగళవారం అతని కుటుంబసభ్యులకు మల్కాపేట రిజర్వాయర్లో ఒడ్డుకి శవంలా కొట్టుకొని వచ్చి కనిపించగ తమకు సమాచారం అందించారన్నారు. ఘటన స్థలానికి చేరుకొని శవమును బయటకి తీపించి, శవపంచనామ నిర్వహించి, సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించమన్నారు. మృతుని కుమారులు, కూతుర్లు ఉన్నారు. తమ తండ్రి మతిస్థిమితం లేక నీటిలో దిగడం వల్ల, ప్రమాదవశాత్తూ మునిగి ఈత రాక చనిపోయి ఉంటాడని, తమరికి ఎవరి పైన అనుమానం లేదని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు.

## మంథనిలో గల్లంతయిన వ్యక్తి మృతదేహం అన్నారం బ్యారేజీ వద్ద లభ్యం



**మంథని ప్రభాతవార్త:** మంథని గోదావరి తీరంలో ప్రమాదవశాత్తు నీటిలో పడి కొట్టుకుపోయిన రావికంటి సాయి కృష్ణ మృతదేహం మంగళవారం మహాదేవపూర్ మండలం అన్నారం బ్యారేజీ వద్ద లభ్యమయింది. సోమవారం మంథని గోదావరిలో స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు నది లో కొట్టుకెళ్లిన సాయి కృష్ణ మృతదేహం కోసం రెండు రోజుల పాటు గాలింపు చే పట్టగా మహాదేవపూర్ మండలం అన్నారం బ్యారేజ్ వద్ద మృత దేహం లభ్యమైనది. పోలీసులు పడవల ద్వారా వెళ్లి మృత దేహాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రెస్టారెంట్లు, స్వీట్ హౌస్‌లలో తనిఖీలు, జరిమానాలు

**కోరుట్ల, ప్రభాతవార్త :**



కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆదేశాల మేరకు పట్టణంలో గల రెస్టారెంట్లు, హోటల్స్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో తనిఖీలు నిర్వహించి పరిశుభ్రత పాటించని, సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడే యజమానులకు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ పట్టణంలోని స్వీట్ హోమ్ లు, బేకరీలు, హోటల్లు, రెస్టారెంట్లు నిర్వహించే యజమానులు పరిశుభ్రతను పాటించాలని, నాణ్యమైన పరిశుభ్రమైన తాజా ఆహారాన్ని మాత్రమే ప్రజలకు విక్రయించాలన్నారు. నాణ్యత ప్రమాణాలను పాటించాలనీ, సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలన్నారు. లేనిపక్షంలో క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి భారీ మొత్తంలో జరిమానాలు విధించడంతోపాటు చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ , ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ మహేష్,రికార్డ్ అసిస్టెంట్ జగదీష్, వార్డ్ ఆఫీసర్లు, హేమంత్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకట్రావుపేటలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**భీమారం, ప్రభాతవార్త :**



భీమారం మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం సొసైటీ చైర్మన్ కానుగంటి శ్రీనివాస్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ "రైతుల శ్రమకు తగిన గౌరవం ఇవ్వడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రా లను ఏర్పాటు చేసి, రైతులు తమ పంటను మద్దతు ధరకు సులభంగా విక్రయించే అవకాశం కల్పించిందన్నారు. రైతులు దళారుల ప్రలోభాలకు లోనుకాకుండా నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారానే తమ ధాన్యాన్ని విక్రయించాలని ఆయన సూచించారు. "ప్రతి గింజనూ ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని, రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు," అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం జిల్లా కన్వీనర్ బంగారు దీపక్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొత్తపెల్లి అజయ్, సొసైటీ సీఈవో కవిత, గ్రామ రైతులు కట్ట శేఖర్, కాటేపల్లి మల్లారెడ్డి, అల్లం గంగరాజం, గడ్డం కిష్టారెడ్డి, కాటిపల్లి వేణు, పిడుగు ఎర్రన్న, కొంక గంగాధర్, ముదిగొండ మధు, సింగపూర్ మల్లయ్య, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతులు ధర్నా

**మల్లాపూర్ ప్రభాతవార్త :**



మల్లాపూర్ మండల కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో గత వారం రోజుల నుండి మ్యాచర్ చూడక రైతులను ఇబ్బంది పెడుతూ ఇక్కడ సరైన వసతులు లేక ఇబ్బంది పడుతున్నామని రైతులు మంగళవారం రోజున రోడ్డుపై ధర్నా చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత పది రోజుల నుండి కనీసం రైతులకు మంచినీటి సౌకర్యం టెంటు సౌకర్యం భోజన సౌకర్యం లేదని కనీసం కొనుగోలు చేసే నాథులు లేదని రైతులను నానా ఇబ్బందులు పెడుతున్నారని సుమారు రెండు గంటల పాటు రోడ్డుపై ధర్నా చేశారు. అనంతరం ఆర్డీఓ తాసిల్దార్ నచ్చజెప్పి ఫోన్లో మాట్లాడడంతో వారు ధర్నా విరమించారు.

## పశువులకు ఎఫ్ఎండి టీకాలు

**కోరుట్ల, ప్రభాతవార్త :**



కోరుట్ల పట్టణంలో విలీన గ్రామమైన ఏకిన్ పూర్ లో పశువులకు ఎఫ్ఎండి వ్యాధినిరోగా టీకాలు ఇచ్చారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూపశువుల వ్యాధి వ్యాప్తిని నియంత్రించడానికి, నివారించడానికి ఎఫ్ఎండి టీకాలు వేయడం కీలకమైన వ్యూహమన్నారు. ఈ టీకాల ద్వారా పశువులకు రోగనిరోధక శక్తిని ప్రేరేపించడానికి, జంతువుల ఆరోగ్యాన్ని కాపాడటానికి, వ్యాధికి గురయ్యే అవకాశం ఉన్న జంతువులకు, సాధారణంగా పశువులు, గేదెలు, గొర్రెలు, మేకలు పందులకు క్రమం తప్పకుండా క్రియారహిత టీకాలను ఇవ్వడం జరుగుతుందన్నారు. వ్యాప్తిని తగ్గించడానికి, వ్యవసాయ ఉత్పాదకతను పెంచడానికి, ఆరోగ్య సంరక్షణ ఖర్చులను తగ్గించడానికి, జంతు ఉత్పత్తులను ఎగుమతి చేసే సామర్థ్యాన్ని పెంచడానికి టీకా కార్యక్రమాలు అమలు చేయబడతాయన్నారు. సుమారు 276 పశువులకు టీకాలు వేసినట్లు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు, పశువైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది

**రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు.**



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షపాతి అని రైతులు తమ దాన్యాన్ని తేమ లేకుండా ఆరబె ట్టి ప్రభుత్వకొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని ప్రభుత్వం చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు అన్నారు. మల్లాపూర్ మండలంలో ని వివిధ గ్రామాల్లో స్థానిక వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అంతడుపుల పుష్పలత తో కలిసి ఐకేపీ ప్యాక్స్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతు..గత టిఆరెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని, కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులకు న్యాయం చేయాలి అని సంకల్పించి,తూకంలో కోతలు లేకుండా చేసి ధాన్యం డబ్బులు సకాలంలో రైతులఖాతాల్లో వేస్తోంది అని అన్నారు. దీంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎకరం విస్తీర్ణానికి 18 క్వింటాళ్ల మొక్కజొన్న కొనుగోలు చేసేదని నేడు 25 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం జీవో జారీ చేసిందని మొక్కజొన్న రైతులకు ఇది మంచి అవకాశం అని అన్నారు మండలం లోని ముత్యంపేట రాఘవపేటసిరిపూర్ కుస్తాపూర్ రత్నాపూర్ మొగిలిపేట ఓబులాపూర్ వాల్గొండ గొర్రెపల్లి వివిరావుపేట్ గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కృష్ణారావు వెంట మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మార్కెట్ చైర్పర్సన్ పుష్పలత నర్సయ్య, వైస్ చైర్మన్ ఇట్టేద నారాయణ రెడ్డి,గడ్డం లకపతి రెడ్డి ,వాకిటి భూమారెడ్డి, తక్కల నరేష్ రెడ్డి, నత్తి రాము, గంగాధర్, మైపాల్ రెడ్డి,ఏలేటి జలపతి,మిట్టపల్లి జలపతి రెడ్డి, పోతు శేఖర్,జమాల్, తదితరులు పాల్గొన్నారు.


## భారీ వర్షం... తడిసి ముద్దైన ధాన్యం...

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండలంలో బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడనం కారణంగా ఆరుగాలం కష్టపడి పండించిన పంటను విక్రయించుకొనే దశలో మంగళవారం రెండు గంటలు పైగా కురిసిన భారీ వర్షంతో మండలంలో రోడ్ల పై తమ తమ పంట పొలాల వద్ద ఆరబోసిన వరి ధాన్యం తడిసి ముద్దైంది. అంతే కాకుండా పత్తి పంటలు ఏరుకునే సమయంలో భారీ వర్షం తో పత్తి పంటలు తడిసి ముద్దైంది. దీంతో తడిసిన వరి, పత్తి పంటలను తేమ శాతాన్ని సడలించి కొనుగోలు చేసి ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# కోరుట్ల వార్త



## శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో దీపోత్సవం

**కోరుట్ల, ప్రభాతవార్త**



కోరుట్ల పట్టణంలోని బస్టాండ్ రోడ్ లో గల శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో సోమవారం రాత్రి కార్తీక మాసం సందర్భంగా రంగు రంగుల ముగ్గులు వేసి, దీపోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఆ సందర్భంగా ఆలయ అర్చకులు ఉద్దంటి శ్రీకాంత్, శ్రీధర్ ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకార్చనలు చేపట్టారు. ఈ కార్యక్రమం లో ఏవో. విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పెడివెల్లి నర్సయ్య, మాజీ కమిటీ గుంటుక జ్ఞానేశ్వర్, గాండ్లోజి రాజయ్య, అన్నం హరీష్, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## రియంబర్స్మెంట్లు చెల్లించాలంటూ ప్రైవేట్ కళాశాలల నిరసన

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రభుత్వం గత 4 సంవత్సరాలుగా ఫీజు రియంబర్స్మెంట్ పై ఆధారపడి ఉన్న ఉన్నత విద్యాసంస్థలకు దాదాపు రూ. 10 వేల కోట్లు బకాయిలు ఉన్నాయని ఆ బకాయిలను చెల్లించాలని కోరుతూ పట్టణంలోని పలు డిగ్రీ, జూనియర్ కళాశాలల నిర్వాహకులు స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించి, అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రైవేట్ డిగ్రీ జూనియర్ కళాశాలల జిల్లా అధ్యక్షుడు పోతని ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మా బాధను పట్టించు కోకుండా పెడచెవిన పెడుతున్నందుకు గాను భాగంగా ఈ నెల 3వ తేది నుండి అన్ని విద్యాసంస్థల బంద్ ను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నా మన్నారు. ప్రభుత్వం నుండి రావాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్స్ చెల్లించేంత వరకు కళాశాలలను బంద్ కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ కళాశాల యూనియన్ జాయింట్ సెక్రెటరీ సుమ్మ, పోతనే నవీన్ కుమార్, పలు కళాశాలల ప్రిన్సిపాల్స్ ఎస్. నరేష్, బి. ప్రవీణ్, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఉంజల్ సేవ

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**

మండలంలోని వెంకటాపూర్ గ్రామ శివారులో గల శ్రీ వేంకటేశ్వర ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారికి మంగళవారం ఉంజల్ సేవ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేక అర్చనలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కటుకం రాజేష్, ధర్మకర్తలు బర్కం గంగలక్ష్మీ నర్సయ్య, గండ్ర వెంకట గోపాల్ రావు, ద్యాగ రాజ రెడ్డి, పోతుగంటి రాజేశం గౌడ్, పిట్టల రమేష్, నూతిపెల్లి మధు, అర్చకులు వెంకట రమణ, ఈవో ఎం. విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పి. నర్సయ్య, మాజీ గ్రామ సర్పంచ్ తోట శారద లింగారెడ్డి, మాజీ ఎంపీపీ తోట నారాయణ, మాజీ ఉప సర్పంచ్ విఠల్ రవీందర్ రెడ్డి, గ్రామ ప్రజలు, గ్రామ అభివృద్ధి కమిటీ, యువజన సంఘాలు తదితరులు పాల్గొన్నారు.



## శాస్త్రీయ ఆలోచనతోనే విద్యార్థుల మానసిక అభివృద్ధి

డిఇఒ రాము..

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



శాస్త్రీయ ఆలోచనలతోనే విద్యార్థులు మానసిక అభివృద్ధి చెంది బాల శాస్త్రవేత్తలుగా ఎదుగుతారు, అని జగిత్యాల జిల్లా విద్యాధికారి రాము అన్నారు మంగళవారం డిఇఒ కార్యాలయంలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ సంబంధించిన గోడ పత్రికలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న శాస్త్రీయ ఆలోచనలు కల్పించేది సైన్స్ ఒక్కటే అన్నారు. ఇలాంటి పరీక్షల ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం ఏర్పడి సైన్స్ పట్ల అభిరుచి పెరుగుతుంది అన్నారు. ఈ టాలెంట్ పరీక్షలను ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పాఠశాల స్థాయిలో నవంబర్ 7 న, మండల స్థాయిలో నవంబర్ 21 న జిల్లా స్థాయిలో నవంబర్ 28 జరుగుతాయి అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ ఆఫీసర్ రాజశేఖర్, జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు తులసి ఆగమయ్య, బదే శ్రీనివాస్ ,దాసరాములు, రాంరెడ్డి, పులి రమేష్ కుమార్, గంగరాజు, బర్ల వంశీ, జానకిరామ్ పాల్గొన్నారు

## బహరేన్‌లో ఐదేళ్లుగా గల్ఫ్ కార్మికుడి మృతదేహం

– అంత్యక్రియలకు ఏర్పాట్లు

సీఎం ప్రవాసీ ప్రజావాణిని సందర్శించిన కోరుట్ల ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా మెటుపల్లి పట్టణానికి చెందిన గల్ఫ్ కార్మికుడు శ్రీపాద నరేష్ ఐదేళ్ల క్రితం బహరేన్‌లో మృతి చెందగా, ఆయన మృతదేహం అక్కడి అతిశీతల శవాగారంలో ఇప్పటివరకు నిల్వ ఉంది. మృతదేహాన్ని భారతదేశానికి తరలించడం సాంకేతిక కారణాల వల్ల సాధ్యం కాదని బహరేన్‌లోని భారత రాయబార కార్యాలయం స్పష్టంచేసింది.దీంతో బహరేన్‌లోనే అంత్యక్రియలు నిర్వహించేందుకు సమ్మతిస్తూ, మృతుని భార్య శ్రీపాద లత (మునికోట నాగమణి) నోటరీ అఫిడవిట్ (నిరభ్యంతర పత్రం) పై సంతకం చేశారు. తదుపరి చర్యల కోసం కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్, సీఎం ప్రవాసీ ప్రజావాణి కార్యాలయాన్ని సందర్శించి, మృతుని సోదరుడు ధర్మపురి ఆనంద్ తో కలిసి అఫిడవిట్ పత్రాన్ని ప్రజావాణి ఇన్‌చార్జి డా. జి. చిన్నారెడ్డి, తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై అడ్వైజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ, "బహరేన్‌లోని భారత రాయబార కార్యాలయంతో తెలంగాణ ప్రభుత్వం సమన్వయం చేసుకొని, అక్కడే సాంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను" అన్నారు. మృతుడి సోదరుడు ధర్మపురి ఆనంద్ బహరేన్‌కి వెళ్లి అంత్యక్రియల్లో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై అడ్వైజరీ కమిటీ సభ్యులు నంగి దేవేందర్ రెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డి, సామాజిక సేవకులు మొరపు తేజ, ఆకుల ప్రవీణ్, బొజ్జ అమరేందర్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా, బహరేన్‌లోని సామాజిక కార్యకర్తలు డి.వి. శివకుమార్, కోటగిరి నవీన్ కుమార్, నోముల మురళి భారత రాయబార కార్యాలయంతో సమన్వయం చేస్తూ, అంత్యక్రియలు సాంప్రదాయబద్ధంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నారు.

## 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్ కు బీసీ నేతల జాక్ వినతిపత్రం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

బీసీ నేతలు వినూత్న రీతిలో నినాదాలు చేస్తూ మాకెంతో మాకు మావాటా.! మీకెంతో మీకూ మీవాటా.. అనే నినాదాలు చేస్తూ జగిత్యాల అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్ కు బీసీ నేతలు బీసీ ఎస్సి ఎస్టీ జాక్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం జాక్ నాయకులు మాట్లాడుతూ విద్య ఉద్యోగ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు అయ్యే విదంగా కేంద్ర ప్రభుత్వం కృషి చేసి రాబోయే పార్లమెంట్ శీతకాల సమావేశాల్లో బీసీ బిల్లును ఆర్టికల్ 9 షెడ్యూల్ లో చేర్చి అమలు చేయానిలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## జూబ్లీహిల్స్ ప్రచారంలో జగిత్యాల బిజెపి నాయకులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జూబ్లీహిల్స్ ఎన్నికల్లో భాజపా అభ్యర్థి లంకెల దీపక్ రెడ్డి కీ మద్దతుగా జగిత్యాల భాజపా నాయకుల మంగళవారం ప్రచారం నిర్వహించారు. జూబ్లీహిల్స్ శాసన సభ పరిధిలోని వెంగలరావు నగర్ డివిజన్ లో గడప గడప కీ ప్రచారం చేస్తూ భాజపా కీ ఓటు వేసి భాజపా అభ్యర్థి ని గెలిపించాలి అని కోరడం జరిగింది.. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ , బి ఆర్ ఎస్ రెండు పార్టీ లు ఎం ఐ ఎం అంటకా గుతూ కేవలం సంతుష్టీకరణ రాజకీయాలు చేస్తూ, అభివృద్ధికి దూరంగా, అవినీతికి దగ్గరగా ఉన్న ఈ రెండు పార్టీలను ఓడించి సబ్కా సాత్, సబ్కా వికాస్, సబ్కా ప్రయాస్ లక్ష్యంగా నరేంద్ర మోడీ నాయకత్వంలోని భాజాపాని గెలిపించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో భాజపా నాయకులు వీరబత్తిని అనిల్ కుమార్,మ్యాన మహేష్, బాలె శేఖర్, కొప్పు సందీప్, చుక్కల ప్రేమ్ సాగర్, సాయి తదితరులు పాల్గొన్నారు

## సామాజిక సేవతో పుట్టినరోజు వేడుక

పుట్టినరోజు సందర్భంగా తోటి విద్యార్థులక్కు సొంత ఖర్చుతో పండ్లు భోజనం అందజేత

బీర్ పూర్ ప్రభాత వార్త.



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని తుంగూరు గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుకుంటున్న విద్యార్థిని తన పుట్టినరోజు వేడుకలను తోటి పాఠశాల విద్యార్థులతో కలిసి ఆనందంగా జరుపుకొని విద్యార్థులకు ఆహారం మిఠాయిలు అందజేశారు. తుంగూరు గ్రామానికి చెందిన పాత హారీష్మిత తల్లిదండ్రులు పాత రమేష్ మోనికలు తమ కూతురు పుట్టినరోజు సందర్భంగా తోటి విద్యార్థులకు ఏదైనా మంచి చేయాలని ఉద్దేశంతో పుట్టినరోజు పురస్కరించుకొని వారి సొంత ఖర్చుతో పాఠశాలలోని 190 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని మంచి పౌష్టికమైన ఆహార పదార్థాలతో మిఠాయిలతో పండ్లతో కలిపి అందించారు. ఈ సందర్భంగా హారీష్మితకు పాఠశాల విద్యార్థులు సిబ్బంది మరియు ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందించారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహించి ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్న హర్షిత కుటుంబ సభ్యులను అభినందించారు. ప్రస్తుత కాలంలో పుట్టినరోజు వేడుకలకు ఎన్నో రకాలుగా అనవసర ఖర్చులు చేస్తున్న వారికి పాత రమేష్ మోనిక దంపతులు చేస్తున్న సహాయ కార్యక్రమం ఆద ర్శంగా నిలుస్తుందని ప్రతి ఒక్కరు కూడా పుట్టినరోజు వేడుకలను సహాయ సహకారాలతో జరుపు కోవాలని పేదవారికి గాని తన తోటి విద్యార్థులకు కానీ సహాయం అంద జేయడం మంచి ఆహారం అందించడం ద్వారా మంచి సుగుణాలు అలవాటు తాయని ప్రతి ఒక్కరూ పుట్టినరోజు వేడుకలకు అనవసర ఖర్చులు చేయకుండా సేవాభావంతో జరుపుకోవాలని ప్రదనోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి తెలియజేశారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

బీర్ పూర్ ప్రభాత వార్త



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం లోని ఐకెపి మహిళ సంఘాల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం లను నరసింహులపల్లి మరియు కొల్వాయి గ్రామాలలో మంగళవారం రోజు ప్రారంభించినట్లు సిసి తిరుపతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీర్ పూర్ పిఎసిఎస్ చైర్మన్ కేడీసీసీ జిల్లా డైరెక్టర్ రాంచందర్ రావు, కొల్వాయి పిఎసిఎస్ చైర్మన్ నవీన్ రావు , ఎమ్మార్వో సుజాత, ఎంపీడీవో భీమేశ్ , ట్రైనింగ్ ఎంపీడీవో లు, ఏవో తిరుపతి, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్, ఏపీఎం ప్రమీల, గిరి దావర్లు శ్రీనివాస్, రాహుల్ , సీసీ తిరుపతి , గంగాధర్ , ఏఈఓ శిరీష , వినోద్, జిపి సెక్రెటరీ ఆదిత్య , వివో ఓ బి లు, వివో ఏ లు, నాయకులు నారపక రమేష్, హరీష్, చెరుపురి సుభాష్ యాదవ్, రిక్కల ప్రభాకర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ పెన్షన్ పై ఉత్తర్వులు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

ఉద్యోగ విరమణ తరువాత వివాహం చేసుకుంటే ఫ్యామిలీ పెన్షన్ ఇవ్వ బడదని రాష్ట్ర ప్రభుత్వం వివరాణాత్మక ఉత్తర్వులు జారీ చేసిందని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ తెలిపారు.ప్రభుత్వ జీ. వో.ఎమ్మెస్. నెంబర్.335 కు సవరణ చేస్తూ ఈ ఉత్తర్వులు మెమో. నెంబర్.149 ద్వారా ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి జారీ చేసిన ఉత్తర్వుల వివరాలను పెన్షనర్ల సమాచారం కోసం హరి అశోక్ కుమార్ తెలిపారు.

## మండల స్థాయి టి సాట్, టి ఎస్ జి హెచ్ ఎం ఎస్ఆన్యువల్ స్టూడెంట్ కాంపిటీషన్

బీర్ పూర్ ప్రభాత వార్త



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలానికి చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ బీర్పూర్ పాఠశాల లో మండల స్థాయి టి సాట్, టి ఎస్ జి హెచ్ ఎం ఎస్ఆన్యువల్ స్టూడెంట్ కాంపిటీషన్ నిర్వహించినట్లు మండల విద్యాధికారి శిరుప నాగభూషణం తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన మరియు వక్తృత్వ పోటీలను నిర్వహించారు. పోటీలలో విజేతలుగా వ్యాసరచన పోటీలో 1)ఎం స్ఫూర్తి జడ్పీహెచ్ఎస్ తుంగూర్ 2) డి శ్రీ వైష్ణవి జడ్పీహెచ్ఎస్ బీర్పూర్ 3)జి శ్రీనిధి జడ్పీహెచ్ఎస్ నర్సింహులపల్లి 4)యు మనోజ్ జెడ్పీహెచ్ఎస్ కొల్వాయి మరియు వక్తృత్వ పోటీ లో 1) పృధ్వీజ జెడ్పీహెచ్ఎస్ బీర్పూర్2) మను శ్రీ జడ్పీహెచ్ఎస్ తుంగూర్ 3)శ్రీహిత జడ్పీహెచ్ఎస్ నర్సింహులపల్లి ,క్విజ్ పోటీలో 1) యు మనోజ్ జడ్.పి.హెచ్.ఎస్ కోల్వాయ్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి కీ ఎంపిక అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీ నాగభూషణం, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, సత్య రాజు, ఉపాధ్యాయులు మంజునాథ్ , లక్ష్మణ్ , నరేష్, సి ఆర్ పి సురేష్,విద్యార్థులు న్యాయ నిర్నెతలుగా జూనియర్ లెక్చరర్ బి మహేష్, ఆర్. రవీందర్ లుపాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఏఎస్ఐ రాజేశుని శ్రీనివాస్ ఆర్థిక చేయూత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



పట్టణానికి చెందిన మార రమేష్ ధర్మపత్ని మార వసంత లుచిన్న కిరాణం దుకాణం నడిపిస్తూ కిరాయికి ఉంటున్నారు. ఈ సందర్భంగా వారి సంపాదన అంతంత మాత్రమే ఇల్లు లేదు, జాగా లేదు, చేతిలో చిల్లిగవ్వ లేదని, రమేష్ గత ఆరు నెలల నుంచి కడుపునొప్పితో బాధపడుతూ లివర్ ఇన్ఫెక్షన్ వచ్చిందని మందులు వాడిన తగ్గలేదని హెర్నియా కూడా వచ్చిందని ఆపరేషన్ వెంటనే చేయాలని దానికి ఒక లక్ష రూపాయలు ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పిందంతో చికిత్సకు చేయూత నివ్వమని అడగగా ఏఎస్ఐ రాజేశుని శ్రీనివాస్ నిర్వహిస్తున్న వాసవి సేవాదళ్ జగిత్యాల మూడు వాట్సాప్ గ్రూపుల ద్వారా దాతల ద్వారా సేకరించిన 47,969/ రూపాయల సహాయం సేకరించిన రూపాయలను జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇన్స్పెక్టర్ స్పెషల్ బ్రాంచ్ యం.డి. ఆరిఫ్ అలీ ఖాన్ చేతుల మీ దుగా అందజేసినారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ స్పెషల్ బ్రాంచ్ యం.డి. ఆరిఫ్ అలీ ఖాన్ మాట్లాడుతూ ఎ ఎస్ ఐ శ్రీనివాస్, చేస్తున్న మంచి సేవా కార్యక్రమాలు చేస్తున్నాడని తన సేవలను కొనియాడారు, భవిష్యత్తులో ఇంకా చాలా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరుకుంటున్నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ జగిత్యాల లో పనిచేస్తున్న ఎస్సై సి హెచ్ సతీష్ పాల్గొన్నారు

# ప్రిన్సిపాల్ మాకొద్దంటు రోడ్డెక్కిన విద్యార్థినిలు

**విద్యార్థినిలను ప్రిన్సిపాల్ తిడుతోందని ఆవేదన.**
**ఇంచార్జి ప్రిన్సిపాల్ మాధురి ని తొలగించాలని తల్లిదండ్రులు,విద్యార్థుల నిరసన.**
**విషయమై గురుకులాల జోనల్ అధికారి పూర్ణ చందర్ విచారణ.**





**మెట్ పల్లి,ప్రభాతవార్త:** ప్రభుత్వ గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థినిలను, ఉపాధ్యాయులను తిట్టడంతో పాటు,మాటలతో వేధిస్తున్న ఇంచార్జి ప్రిన్సిపాల్ మాధురి మాకొద్దంటు,ఆమెను వెంటనే విధుల్లో నుంచి తొలగించి రెగ్యులర్ ప్రిన్సిపల్ ను నియమించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థిని లు పట్టణ శివారు ఆరపేట వైపు జాతీయ రహదారిపై రాస్తారోకో చేసిన సంఘటన జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. విద్యార్థినుల కథనం ప్రకారం..మెట్ పల్లి పట్టణంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గురుకుల కళాశాలలో ఇటీవల ఇంచార్జి ప్రిన్సిపల్ గా బాధ్యతలు చేపట్టిన మాధురి తరచూ విద్యార్థులను, లెక్చరర్లను వేధిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈపాటశాలలో ఇంటర్ కాలేజీ నిర్వహించడం కరెక్టు కాదని,విద్యార్థులకు ఉచితంగా తిండి పెట్టి మేపుతున్నానని చివాట్లు పెడుతూ మానసికంగా వేధిస్తోందని వాపోయారు. టీచర్లు, లెక్చరర్ల ముందు అకారణంగా కొడుతోందని పలువురు విద్యార్థిని లు కంటతడి పెట్టారు.కాగా విద్యార్థులపై వేధింపుల గూర్చి ప్రశ్నించిన లెక్చరర్లను అసభ్య పదజాలంతో దూషిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ వేధింపుల విషయమై పలుమార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని,దీంతో తమపై ఫిర్యాదు చేస్తారా అంటూ వేధింపులు ఎక్కువ చేస్తోందని తెలిపారు. ఎక్కువ మాట్లాడితే టీసీలు ఇచ్చి ఇంటికి పంపిస్తానని బెదిరింపులకు పాల్పడు తోందని మండి పడ్డారు. జిల్లా కలెక్టర్ స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని, పాఠశాలకు ఆర్డీవో వెంటనే రావాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. విద్యార్థుల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తూ వేధింపులకు గురి చేస్తున్న ఇంచార్జి ప్రిన్సిపల్ మాధురి ని విధుల్లో నుంచి తొలగించి, రెగ్యులర్ ప్రిన్సిపల్ ను నియమించాలని ఈసందర్భంగా వారు డిమాండ్ చేశారు. విద్యార్థులు జాతీయ రహదారిపై బైఠా యించడంతో ఇరువైపులా వందలాది వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోగా.. సమాచారం అందుకున్న పోలీసులు స్టూడెంట్ లను సముదా యించడానికి ప్రయత్నించినా ససేమీరా అన్న స్టూడెంట్లు రాస్తారోకో కొనసాగిస్తూ ప్రిన్సిపల్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విద్యార్థుల ఆందోళన సమాచారం తెలుసుకున్న గురుకులాల జోనల్ అధికారి పూర్ణచందర్ సంఘటన స్థలానికి చేరుకుని విద్యార్థులను సముదాయించి,ఇంచార్జి ప్రిన్సిపల్ వేధింపులపై విచారణ చేసి తప్పకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో దీంతో విద్యార్థులు ఆందోళన విరమించారు. అనంతరం పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న టీచర్లు, లెక్చరర్లు, స్టూడెంట్లతో పూర్ణ చందర్ మాట్లాడి వివరాలు సేకరించారు. విచారణ నివేదికను ఉన్నతాధికారులను నివేదిస్తామని తెలిపారు. కాగా ఇదే పాఠశాలలో గత కొన్ని నెలల క్రితం ఓ మైనర్ బాలికపై లెక్చరర్ అఘాయిత్యానికి పాల్పడడంతో రాష్ట్రంలోనే సంచలనం సృష్టించగా.. తాజాగా ఇదే పాఠశాలలో స్టూడెంట్లపై ఇంచార్జి ప్రిన్సిపల్ వేధింపులకు పాల్పడుతోందని స్టూడెంట్లు రోడ్డెక్కి రాస్తారోకో చేయడంతో గురుకుల పాఠశాల నిర్వహణపై విద్యార్థుల తల్లి దండ్రులు, పలువురు పలురకాలుగా చర్చించు కుంటున్నారు. ఏది ఏమైనా ప్రభుత్వ గురుకుల పాఠశాలలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల పర్యవేక్షణ అవసరమని ప్రజలు కోరుతున్నారు.

# బహరేన్ లో మృతి చెందిన గల్ఫ్ కార్మికుడి అంత్యక్రియలకు ఏర్పాట్లు

**బహరేన్‌లో అంత్యక్రియలకు సమ్మతిస్తూ మృతిడి భార్య అఫిడవిట్ దాఖలు.**
**సీఎం ప్రవాసీ ప్రజావాణి ని సందర్శించిన కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్.**



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** గత ఐదు సంవత్సరాల క్రితం గల్ఫ్ దేశం బహరేన్‌లో మృతి చెందిన జగిత్యాల జిల్లా మెటుపల్లి కి చెందిన శ్రీపాద నరేష్ అంత్యక్రియలు బహేరాన్ లో నిర్వహించడానికి భారత రాయబార సిబ్బంది ఏర్పాట్లు చేస్తున్నట్లు,ఇందుకు గాను మృతుని భార్య శ్రీపాద లత సమ్మతి వ్యక్తం చేస్తూ ఎంబసీ అధికారులకు అంగీకార పత్రం అందచేసినట్లు మంగళవారం మృతుని సోదరుడు ఆనంద్ తెలిపారు. నరేష్ మృతదేహం గల్ఫ్ లో అతిశీతల శవాగారంలో మగ్గుతోందని,శవాన్ని భారత్ కు రవాణా చేయడం సాధ్యం కాదని ఇండియన్ ఎంబసీ స్పష్టం చేయడంతో... బహరేన్ లోనే అంత్యక్రియలు నిర్వహించేందుకు సమ్మతిస్తూ మృతుని భార్య శ్రీపాద లత (మునికోట నాగమణి) నిరభ్యంతర పత్రంపై సంతకం చేశారు. తదుపరి చర్యల కోసం కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట సంజయ్,హైదరాబాద్ లో సీఎం ప్రవాసీ ప్రజావాణి ని సందర్శించి మృతుడి సోదరుడు ఆనంద్ తో కలిసి నోటరీ అఫిడవిట్ (నిరభ్యంతర పత్రం) ను ప్రజావాణి ఇంచార్జి డా. జి. చిన్నారెడ్డికి, తెలంగాణ ప్రభుత్వ నియమిత ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డికి అందజేశారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం బహరేన్ లోని ఇండియన్ ఎంబసీతో సమన్వయం చేసి అక్కడే అంత్య క్రియలు జరిగేలా చూడాలని ఎమ్మెల్యే కోరారు. మృతుడి సోదరుడు ధర్మపురి ఆనంద్ బహరేన్ వెళ్ళి అంత్యక్రియలకు హాజరుకానున్నారని తెలిపారు. ఈకార్య క్రమంలో ఎన్నారై అడ్వయిజరీ కమిటీ మెంబర్లు నంగి దేవేందర్ రెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డి,సామాజిక సేవకులు మొరపు తేజ,ఆకుల ప్రవీణ్,బొజ్జ అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా బహరేన్ లోని సామాజిక కార్యకర్తలు డి.వి. శివకుమార్,కోటగిరి నవీన్ కుమార్,నోముల మురళి భారత రాయబార కార్యాలయంతో సమన్వయం చేసి సాంప్రదాయ బద్ధంగా అంత్యక్రియలు నిర్వహించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు.

# విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేయాలి

**జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ బి.ప్రకాష్.**

**మెట్ పల్లి,ప్రభాతవార్త:** పశువైద్య సిబ్బంది అంకిత భావంతో పనిచేస్తూ,పాడి రైతులకు అందుబాటులో ఉండాలని జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి.ప్రకాష్ అన్నారు. మండలంలోని చౌలమద్ది ప్రాథమిక పశువైద్య కేంద్రాన్ని జిల్లా పశువైద్య,పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి. ప్రకాష్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామాలలో పశు సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పాడి రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఇందులో భాగంగా గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల వివరాలు,టీకాలకు సంబందించి ఆన్లైన్ అప్లోడింగ్ వివరాలు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అలాగే కార్యాలయ రికార్డ్స్ పరిశీలించి,మెరుగైన పశువైద్య సేవలు అందిస్తున్నారని,పశువైద్య కేంద్రం ఆవరణ పరిశుభ్రంగా ఉందని అభినందించారు. అనంతరం పశువైద్య శాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డా. కొమ్మెర మనీషా పటేల్,పశువైద్య సహాయక సిబ్బంది రమాదేవి,ఖాజా,ఆఫీసు సబర్డినేట్ చిరంజన్,దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త



## నిజాయితీ చాటిన బీసీ విద్యార్థినే దొరికిన సెల్ ఫోన్ ను పోలీస్ స్టేషన్లో అప్పగింత

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :**



మెట్పల్లి పట్టణం దుబ్బ వాడలో జగిత్యాల జిల్లా బీసీ విద్యార్థి సంఘం ఉపాధ్యక్షుడు జెట్టి నరేంద్ర తన ఇంటి నుండి బయటకు వెళ్ళేటప్పుడు ఇంటి ముందర ఎవరిదో ఫోన్ పడిపోయినట్లుగా గమనించాడు, దానిని తీసి వెంటనే చుట్టుపక్కల వారిని వివరాలు అడగగా ఎవరు మాకు తెలియదు అని తెలపడంతో, దొరికిన సెల్ ఫోన్ ను తీసుకువెళ్లి స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై కి అప్పగించారు. అనంతరం నిజాయితీ చాటుకున్న జెట్టి నరేందర్ ను ఎస్ ఐ అభినందించారు. జెట్టి నరేంద్ర తో పాటు బీసీ నాయకులు ఎండి ముక్తార్, జెట్టి నరేష్ పాల్గొన్నారు.

## చికెన్ వేస్ట్ ను బహిరంగ ప్రదేశాల్లో వేస్తే చర్యలు

**మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ టి.మోహన్**



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :** మెట్ పల్లి పట్టణంలోని చికెన్ సెంటర్ నిర్వాహకులు బహిరంగ ప్రదేశాల్లో చికెన్ వేస్ట్ ను వేస్తే చర్యలు తీసుకుంటామని మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ టి. మోహన్ పేర్కొన్నారు. పట్టణంలోని చికెన్ సెంటర్ నిర్వాహకులతో మంగళవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు లో ఆయన మాట్లాడుతూ చికెన్ సెంటర్ యజమానులు ప్రతిరోజు చికెన్ వేస్ట్ ను కలెక్ట్ చేసే మున్సిపల్ వాహనంకు అందజేయాలని సూచించారు. చికెన్ వేస్ట్ ను బహిరంగ ప్రదేశాల్లో వేయడం వల్ల కుక్కలు ఎక్కువ పెరగడం జరుగుతుందన్నారు. పట్టణ ప్రజల ఆరోగ్యం దృశ్య చికెన్ వేస్ట్ ను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా మున్సిపల్ వాహనాలకు అందజేయాలని కోరారు. లేనియెడల చర్యలు తీసుకొని జరిమానా విధిస్తామన్నారు. ప్రతి ఒక్క చికెన్ సెంటర్ యజమాని మున్సిపల్ లైసెన్స్ తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్, సిబ్బంది ముజీబ్, పున్నం నాయక్ , ప్రశాంత్, చికెన్ సెంటర్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్లుల్ల ఎల్లమ్మ ఆలయ హుండీ లెక్కింపు

**మెట్ పల్లి,ప్రభాతవార్త:**




మండలంలోని వెల్లుల్ల ఎల్లమ్మ ఆలయ ఒక రోజు హుండీ లెక్కింపు మంగళ వారం నిర్వహించినట్లు ఆలయ ఈవో కాంతారెడ్డి తెలిపారు. దేవాదాయ ధర్మా దాయ శాఖ ఆధ్వర్యం లో వెల్లుల్ల ఎల్లమ్మ దేవాలయంలో మొత్తం ఆదాయం రూ.19,341/లు వచ్చినట్లు ఈవో పేర్కొన్నారు. ఈకార్య క్రమంలో దేవాదాయ శాఖ జగిత్యాల డివిజనల్ పరిశీలకులు ఎం. రాజ మొగిలి,కార్యనిర్వహణ అధికారి పర్యవేక్షణలో వివిధ ఆలయాల దేవాదాయ శాఖ డిప్యూటేషన్ సిబ్బంది కల్వకుంట్ల అనిల్ రావు, కూకట్ల రాజేందర్,గుంటుక కేశవ్, మేత లావణ్య,తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు,వృద్ధులు ఉపకరణాలను వాడుకోవాలి

ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
ఇల్లంతకుంట, ప్రభాతవార్త

దివ్యాంగులు,వృద్ధులకు సహాయ ఉపకరణాలు ఎంతో ఉపయోగపడతాయని జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు.అలింకో, ఏడీవీపీ,ఆర్వీవై ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం ఏర్పాటు చేసిన శిబిరాన్ని ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా దివ్యాంగులు,వృద్ధుల ఎంపిక కోసం చేస్తున్న ప్రక్రియను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.జిల్లాలోని అర్హులైన దివ్యాంగులు, వయో వృద్ధులు ఉపకరణాలు, సహాయక పరికరాల గుర్తింపు కోసము క్యాంపులు నిర్వహిస్తున్నారని వివరించారు.అర్హులందరూ పాల్గొనాలని సూచించారు.దివ్యాంగులు యూడీఐడీ కార్డ్ కోసం మొబైల్ లేదా మీ సేవ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు.దరఖాస్తుదారులకు కేటాయించిన తేదీల్లో దవాఖానకు వెళ్లాలని,అక్కడ అన్ని వసతులు కల్పిస్తున్నామని తెలిపారు.దివ్యాంగులపై వివక్ష చూపవద్దని,అందరితో సమానంగా గౌరవించాలని పేర్కొన్నారు.అర్హులకు పరికరాలు అందిస్తున్న అలింకో బాధ్యులను అభినందించారు.శిబిరాల్లో అర్హత సాధించిన వారికి చేతి కర్రలు,చంక కర్రలు,వీల్ చైర్లు, వినికిడి యంత్రాలు,ట్రై సైకిళ్ళు,రోలేటర్స్,ఎం ఎస్ ఐ ఈ డీ కిట్,ఎం ఆర్ కిట్,స్మార్ట్ కేన్,అంధుల చేతి కర్ర, ఎల్ బో క్రచ్చేస్,అంధ విద్యార్థులకు స్మార్ట్ ఫోన్లు సహాయక



పరికరములు అందిస్తారని వెల్లడించారు.ట్రై పాడ్, టెట్రా ప్యాడ్,చేతి కర్రలు, వీల్ చైర్,వాకర్స్,వాష్ రూమ్ వీల్ చైర్,నడుం పట్టి,మెడ పట్టి,వినికిడి యంత్రాలు,ఫుట్ కేర్ యూనిట్,వాకింగ్ స్టిక్ విత్ సీట్,చంక కర్రలు, ఫోమ్ కుషన్,మోకాళ్ళ పట్టీలు,సహాయక పరికరములు ఇస్తారని తెలిపారు.దివ్యాంగులు, వృద్ధులు కావాల్సిన పత్రాలు వెంట తీసుకుని రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ రాజం,సిడిపివో ఉమారాణి,ఎంపీడీఓ శశికళ,మహిళా సాధికారత జిల్లా కోఆర్డినేటర్ రోజా పాల్గొన్నారు.




## గృహప్రవేశాలకు ఇదిరమ్మ ఇండ్లు రెడీ

.తంగళ్లపల్లి,ప్రభాతవార్త.

.తంగళ్లపల్లి మండల కేంద్రంలో నమూనా ఇందిరమ్మ ఇళ్ళు నిర్మాణాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, అధికారులు,నాయకులు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాళ్లపేట, అంకిరెడ్డిపల్లె,అంకుసాపూర్,కస్బే కట్కూర్,మండేపల్లి గ్రామాల్లో నిర్మాణం పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమం ఈ నెల 6వ తేదీనా ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం అట్టహాసంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.నిరుపేదల స్వంతింటి కల సాకారం చేస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డి ది అని అన్నారు.గూడు లేని నిరుపేదలు ఎవ్వరు ఉండకూడదన్నదే ఇందిరమ్మ ప్రజా పాలన ఉద్దేశ్యమంటూ ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## ఆలయానికి తాళం

అసభ్య పదజాలంతో దూషించడం పట్ల బిజెపి నేతల ఆందోళన

..తంగళ్లపల్లి ప్రభాతవార్త.

.తంగళ్లపల్లి మండల కేంద్రంలోని పురాతన త్రికూట ఆలయానికి కొందరు వ్యక్తులు కావాలని తాళం వేసి పూజారిని అసభ్య పదజాలంతో దూషించారని ఆలయ కమిటీ సభ్యులు ఆరోపించారు.మంగళవారం ఆలయాన్ని బిజెపి, ఆర్ ఎస్ ఎస్, బజరంగ్ దళ్ నాయకులు సందర్శించి మాట్లాడారు. త్రికూట ఆలయం కాకతీయుల కాలం నాడు నిర్మించారనే పురాణ చరిత్ర ఉందని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. శివాలయం అందరిదని భక్తితో కొలవాలి తప్ప ఇలాంటి దౌర్జన్యాలకు పాల్పడవద్దని సూచించారు. హిందూ దేవాలయాల రక్షణ ధ్యేయంగా ప్రతి ఒక్కరు ముందుకు సాగాలన్నారు. స్థలపరంగా ఏవైనా సమస్యలు ఉంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలి తప్ప ఇలాంటి కవ్వంపు చర్యలకు పాల్పడవద్దని హెచ్చరించారు. భక్తుల



మనోభావాలను గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు శ్రీధర్ రావు,మండల ప్రధాన కార్యదర్శి ఇటికల రాజు,బిజెపి జిల్లా కోశాధికారి ఆసాని లింగారెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి, బిజెపి సీనియర్ నాయకుడు గజభీం కార్ సంతోష్, దిడ్డి భాస్కర్, కోడం రమేష్, హనుమంత రెడ్డి, కాశీ చరణ్, సుధాకర్ గౌడ్, మెరుగు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సాయం వినియోగించుకోవాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల ఆర్థిక సాయాన్ని వినియోగించుకోవాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.మండల కేంద్రములో మంగళవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పని తీరును ఆమె పరిశీలించారు. త్వరితగతిన పూర్తి చేయాలని లబ్ధిదారులను కోరారు.రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో లబ్ధిదారులు తమ కలల ఇంటిని పూర్తి చేసుకోవాలని సూచించారు.బిల్లుల చెల్లింపు సక్రమంగా జరుగాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పీడీ శంకర్,ఎంపీడీఓ శశికళ, తదితరులు పాల్గొన్నారు.

## నిలిచిన తాత్కాలిక రోడ్డు పనులు

రెండు నెలలుగా ప్రాంత వాసులకు తప్పని తిప్పలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



కాంట్రాక్టర్ నిర్లక్ష్యం అధికారుల అలసత్వం నిర్మించే తలపెట్టిన హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం రెండేళ్లుగా పూర్తి కాకపోవడం, ప్రతి ఏటా తాత్కాలికంగా వేసిన రోడ్డు వరద ఉధృతికి కొట్టుకపోవడం ఈ ప్రాంత ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టు ఉప్పొంగి ప్రవహించి గంభీరావుపేట మండలం లింగన్నపేట తాత్కాలిక రహదారి వరద నీటితో కొట్టుకపోవడంతో రెండు నెలలుగా మండల ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. మండల కేంద్రం మీదుగా నడిచే బస్సులు సరైన సమయంలో నడవక వాగు అవతలి వైపు ఉన్న గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి రావడానికి పలు తం టాలు పడుతున్నారు. సిద్దిపేట కామారెడ్డి కి ప్రధాన రహదారైనా లింగన్నపేట లో లెవెల్ బ్రిడ్జి అనాలోచిత నిర్ణయాలతో కూల్చివేయడం నిర్మించ తలపెట్టిన హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం పనులు రెండేళ్లుగా పిల్లర్ దశలోనే ములుగుతున్నాయి. ప్రతి ఏటా కురిసిన భారీ వర్షాలకు ఎగువ మానేరు ప్రాజెక్టు ద్వారా వచ్చిన వరద నీటితో తాత్కాలిక రోడ్డు కొట్టుకపోవడం ఇక్కడ ఆనవాయితీగా మారింది. రెండు నెలల రాకపోకల నిలిచిన అనంతరం అప్పటి పూర్తి తాత్కాలిక రోడ్డు మరమ్మతులు చేయడం తప్ప నిర్మించే తలపెట్టిన హై లెవెల్ బ్రిడ్జి పురోగతి మాత్రం కనిపించడం లేదు. గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ వర్షాల మూలంగా ఎగువ మానేరు ప్రాజెక్టు రెండు నెలలుగా నాన్ స్టాప్ గా పరవళ్ళు తొక్కి లింగన్నపేట వాగు మీదుగా వరద నీరు ప్రవహించడం తాత్కాలిక రోడ్డు పనులకు ఆటంకం కలుగుతున్నాయి. ఇటీవల వర్షాలు తగ్గుముఖం పట్టి వాగు పై పులు నరిచేసి తాత్కాలిక రోడ్డు వేసే క్రమంలో ముంత తుఫాన్ ప్రభావంతో రెండు రోజులు వర్షాలు కురిసి తద్వారా వచ్చిన వరద నీటితో తాత్కాలికంగా వేసిన రోడ్డుకు బుంగపడి కొట్టుకుపోయింది. తాత్కాలిక రోడ్డు పనులు జరిగి తిరిగి యధావిధిగా రాకపోకలు జరుగుతాయని అనుకున్న ప్రాంత ప్రజలకు తుఫాన్ ప్రభావంతో పనులు మరింత ఆలస్యం కానున్నాయి. లో లెవెల్ బ్రిడ్జి అలాగే ఉండి హై లెవెల్ బిడ్జి నిర్మించినట్లయితే ప్రాంత ప్రజలకు ప్రతి ఏటా తిప్పలు తప్పేవి కాదన్నా విమర్శలు వినిపిస్తున్నాయి.

## సర్టిఫికెట్లను పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో మిగిలిన సీట్ల భర్తీకి మంగళవారం నిర్వహిస్తున్న కౌన్సెలింగ్ ను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. 20252026 విద్యా సంవత్సరానికి 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు మిగిలి ఉన్న సీట్ల భర్తీకి ఇటీవల దరఖాస్తులు ఆహ్వానించారు. మున్సిపల్ పరిధిలోని చిన్న బోనాలలో ని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం కౌన్సెలింగ్ నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు . పాఠశాలలో ఏర్పాటు చేసిన వివిధ డెస్క్ లు, సర్టిఫికెట్ల పరిశీలనను సందర్శించి, అధికారులకు పలు సూచనలు చేశారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల కో ఆర్డినేటర్ జె జె థెరిసా తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ కంప్లైంట్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

జిల్లా ఇంచార్జి ప్రధాన న్యాయమూర్తి పుష్పలత

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

ఈ నెల 15న జరిగే ప్రత్యేక లోక్ అదాలత్ లో ప్రైవేట్ కంప్లైంట్ కేసులు, పాత కేసుల పరిష్కారంపై దృష్టి పెట్టాలని ఇంచార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షురాలు పుష్పలత అన్నారు. మంగళవారం జిల్లా కోర్టు ప్రాంగణంలో సిరిసిల్ల బార్ అసోసియేషన్ న్యాయవాదులతో స్పెషల్ లోక్ అదాలత్ పై సమన్వయ సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ ప్రజల మేలు కోసం పాత కేసుల పరిష్కారంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, పెండింగ్‌లో ఉన్న చిన్న క్రిమినల్ కేసులు, ఇతర కంపౌండబుల్ కేసులను ఆధునిక పద్ధతుల్లో సమర్థవంతంగా పరిష్కరించేందుకు, ఈ ప్రత్యేక లోక్ అదాలత్ ఉపయోగపడుతుందని అన్నారు. కోర్టులపై కేసుల భారాన్ని తగ్గించడంతో పాటు, ప్రజలకు త్వరిత న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని గుర్తుచేశారు. ఈ సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాధిక జైస్వాల్ గారు, సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాసరావు న్యాయవాదులు పాల్గొన్నారు.



# మహిళా కాంగ్రెస్ బలోపేతం లక్ష్యంగా ముందుకు సాగాలి

### మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఓటు చోరీతో ఓటర్ల ఓట్లను కేంద్రంలో ఉన్న బిజెపి హరించిందని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి ్మ దేవేందర్ రెడ్డి ఆరోపించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఇందిరా భవన్ లో జిల్లా మహిళా కాంగ్రెస్ సాధారణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం కు ముఖ్య అతిథులుగా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ సుగుణ , స్టేట్ జెనరల్ సెక్రెటరీ వెంకట సుబ్బమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యక్రమాల అమలుతో పాటు ఇటీవల ఓటు చోరీ సంతకాల సేకరణ విజయవంతం పట్ల అభినందించారు. అనంతరం విజయలక్ష్మి మాట్లాడుతూ ఓటు చోరీ పై సంతకాల సేకరణకు జిల్లాలో విశేష స్పందన వచ్చిందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీ ప్రజాస్వామ్యంను దుర్వినియోగం చేసిందని, లోక్ సభలో ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ గారు ఓటు చోరీ పై ఆధారాలు సేకరించి బయటపెట్టిన కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు తీసుకోకపోవడం విచారకరం అన్నారు. ప్రజాస్వామ్యం లో ఓటుకు అత్యంత ప్రాధాన్యం ఉందని, ప్రజలు




తమ ఓటు హక్కును వినియోగించుకొని ప్రభుత్వంలను ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. అలాంటి ప్రజాస్వామ్యం ను అపహాస్యం చేసిందని తెలిపారు. ఎలక్షన్ల నిర్వహణ పై అనుకూల తీర్పు వస్తుందని ఆశిస్తున్నామని, తీర్పు రాగానే ఎన్నికల నిర్వహనను ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు గెలుపే లక్ష్యంగా ముందుకు సాగలని విజయలక్ష్మి పిలుపునిచ్చారు. జిల్లాలో మహిళా కాంగ్రెస్ బలోపేతం దిశగా ముందుకు సాగుతున్నమ్మన్నారు. ఈ సమావేశం లో నాయకురాళ్లలు అల్లాల సరిత,పులి సునీత,హనుమండ్ల జయశ్రీ, సౌజన్య, హరిత లతో పాటు మహిళా కాంగ్రెస్ సభ్యులు పాల్గొన్నారు

# చదువు నిర్దిష్టమైనలక్ష్యం,ప్రణాళిక ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలి

### ఆర్మీ మేజర్ కందుకూరి భరత్ వంశీ

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ లక్షీ ్మపూర్ గ్రామంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలికల విద్యాలయం ఆవరణలో మంగళవారం రోజున ప్రిన్సిపల్ దుర్సెటి మంగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వ్యక్తిత్వ వికాస కార్యక్రమంలో ఆర్మీ మేజర్ కందుకూరి భరత్ వంశీ పాల్గొన్నారు ఈ సందర్భంగా మేజర్ భరత్ వంశీ మాట్లాడుతూ,ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల నుంచి నేర్చుకున్న అభ్యాసంతో పాటు చదువు,దాంతో భవిష్యత్తు వైపు ఒక నిర్మాణాత్మకమైన ప్రణాళిక, నిర్దిష్టమైన లక్ష ్యం,స్ఫూర్తివంతమైన ఆలోచనలతో తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని అంతేకాకుండా విద్యతో పాటు దేశంపట్ల అంకితమైన ప్రేమ,సంస్కృతి వైపు ఆలోచనలు ఉండాలన్నారు దేశంకోసం పాటుపడే ఆర్మీ,నేవీ,ఎయిర్ఫోర్స్ విభాగాల పట్ల ఆర్మీలో చేరడం పట్ల అవగాహన పెంచుకోవాలని విద్యార్థి దశలోనే ఉన్నత భావాలను పెంచుకుంటూ సెల్ఫ్ రెస్పెక్ట్ సెల్ఫ్ మోటివేషన్ సెల్ఫ్ ఇన్స్పిరేషన్ తో పాటు భగత్ సింగ్,ఝాన్సీ లక్షీ ్మబాయి లాంటి త్యాగధనులను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్మీ మేజర్ కందుకూరి భరత్ వంశీ తో పాటు ఆయన తండ్రి,మండల పంచాయతీ అధికారి కందుకూరి రవిబాబు,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిలో ఉత్తమ పాఠశాల అవార్డుకు పిఎంశ్రీ బీర్పూర్ ప్రాథమిక పాఠశాల ఎంపిక

◆ ప్రధానోపాధ్యాయుడు జూపాక సుదర్శన్

◆అభినందించి సన్మానించిన జిల్లా విద్యాధికారి

బీర్‌పూర్ ప్రభాత వార్త.



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం పీ.ఎం.శ్రీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రిన్సిపల్స్ వన్డే ఓరియంటేషన్ ప్రోగ్రాం కొమరం భీమ్ ఆదివాసి భవన్ బంజర హిల్స్ హైదరాబాదులో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికిజగిత్యాల జిల్లా నుండి బీర్పూర్ మండలంలోని పీఎం శ్రీ బీర్పూర్ ప్రాథమిక పాఠశాల ఉత్తమ పిఎం. శ్రీ .పాఠశాలగా అవార్డు2025..26 సంవత్సరానికి ఎంపిక కావడం జరిగిందనీ ప్రధానోపాధ్యాయులు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్షణ ప్రాజెక్ట్ అధికారులు సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరెక్టర్ నవీన్ నికోలాస్ సమగ్ర శిక్ష డైరెక్టర్లు రాజీవ్, వెంకట నరసమ్మ, స్టేట్ జెండర్ కోఆర్డినేటర్ శిరీష,



నిజామాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి మరియు సమగ్ర శిక్ష ఏ ఎస్పిడి అధికారులు ప్రధానోపాధ్యాయుల కృషిని గుర్తించి అభినంది సన్మానం చేశారు. మంగళవారం రోజు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో విద్యాధికారి రాము పీఎం శ్రీ హెచ్ఎం బీర్పూర్ జూపాక సుదర్శన్ ని మెమొంటోతో ,శాలువాతో సత్కరించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు.ఉత్తమ పి.ఎం. శ్రీ .బీర్పూర్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ ను పాఠశాల అభివృద్ధికి వారు చేస్తున్న సేవలను గుర్తించి ఘనంగా సన్మానం చేసి ప్రోత్సహించి అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాము , ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ రమేష్ ,జిల్లా సెక్టోరల్ అధికారులు చిప్ప సత్యనారాయణ, కొక్కుల రాజేష్, కోరుట్లమహేష్, ఏఎస్సీ సంతోష్, పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు బోయినపల్లి ఆనందరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి యాళ్ల అమర్నాథ్ రెడ్డి ,అకౌంటెంట్ కిషన్ ,పీఎం శ్రీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొని అభినందించారు.

# అనంతారంలో పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

పశు వైద్య పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి ఉచిత పశువుల గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా జగిత్యాల మండలం రూరల్ అనంతారం గ్రామంలో మంగళవారం రోజున 38 తెల్ల జాతి పశువులకు 148 గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి అధికారులు మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి ప్రాణాంతకమైందని ఇది వైరస్ వ్యాధి సూక్ష ్మతి సూక్ష ్మజీవుల వలన పశువులకు ప్రబలి అధిక జ్వరము నోటిలో పొక్కులు పొడవడం సొంగ కారటం మేతమేయలేని లేని స్థితిలో ఉండి పశువులు చనిపోయే ప్రమాదంలో ఉన్నందున ప్రతి ఒక్కరు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పశువులకు ఇప్పించుకొని పశువులను కాపాడాలని రైతులకు సూచనలు అందజేశారు ఈ కార్యక్రమంలో కల్లెడ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ వాసు పావాని పొలాస వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ లైవ్ స్టాక్ అసిస్టెంట్లు జ్యోతి నరేష్ ఆఫీస్ సబార్డినేట్స్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త



## వెంటనే ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



ప్రైవేటు ఉన్నత విద్యాసంస్థల యాజమాన్య సమాఖ్య ఇచ్చిన పిలుపు మేరకు చేపట్టిన నిరసనలో భాగంగా రెండవ రోజున మంగళవారం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. పెండింగ్ లో ఉన్న విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల జాప్యంపై ప్రైవేటు కళాశాల యాజమాన్య సమాఖ్య పిలుపు మేరకు జిల్లాకు చెందిన కళాశాల యజమానులు జగిత్యాల తహశీల్ చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించి వెంటనే బకాయిలు విడుదల చేయాలని నిరసన తెలియచేశారు. ఈ నిరసన కార్యక్రమంలో కళాశాల యజమానులతో పాటు అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలు తనిఖీ చేసిన ఏం.వి.ఐ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త



జగిత్యాల పట్టణంలో ఏం. వి. ఐ. షేక్ రియాజ్ వాహనాలను మంగళ వారం విస్తృతంగా తనిఖీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ జగిత్యాల డిటిఓ ఆదేశాల మేరకుప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని పత్రాలు సరిగ్గా లేని ఫిట్నెస్ లేని వాహనాలను రోడ్డుపై తిరగకుండా సీజ్ చేయాలని ఓవర్ లోడ్ తో వాహనాలు తిరగడం వలన ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందన్నారు.ఎవరు కూడా ఓవర్ లోడుతో వాహనాలను నడపరాదన్నారు. స్కూల్ బస్సులు ఫిట్నెస్ మరియు వాహన పత్రాలు కలిగి ఉండాలని లేనియెడల అనుమతించబోమని అన్నారు వాహనాలను తనిఖీ చేసి వాహనాల టాక్స్ కట్టించారు.

## ప్రభుత్వ సలహాదారుడు సుదర్శన్ రెడ్డి అని కలిసిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:



మాజీ మంత్రివర్యులు, బోధన్ శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడిగా నియమితులైన నేపథ్యంలో సుదర్శన్ రెడ్డిని వారి నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చన్ని అందజేశారు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

# గవర్నర్ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:






ఈనెల 7న రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శాతవాహన యూనివర్సిటీ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్న నేపథ్యంలో అవసరమైన పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి, అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీకిరణ్, నగర పాలిక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, పోలీసు, వైద్య, విద్యుత్ శాఖ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గవర్నర్ పర్యటనలో ప్రోటోకాల్ పాటిస్తూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బందోబస్తు కార్యక్రమాలకు సమయపాలన పాటించాలని అధికారులకు సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను మెడికల్ టీం, 108,104 ,ప్రత్యేక డాక్టర్ల బృందం ఏర్పాటు చూడాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని, అలాగే డయాస్ ఇతర ఏర్పాట్లు ఆర్అండ్ బీ అధికారులు చూడాలని , తాగునీరు, శానిటేషన్, ఫాగింగ్ వంటి ఏర్పాట్లు చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు .ఈ సందర్భంగా ఏర్పాటు చేసే స్టాళ్లు, సాంస్కృతిక కార్యక్రమాల గురించి పలు సూచనలు చేశారు.యూనివర్సిటీలో పూర్తిస్థాయిలో భద్రత ఉంటుందన్నారు.ఐడెంటిటీ కార్డులు ఉన్నవారిని మాత్రమే లోని కి అనుమతి ఇస్తామని, గేటు వద్ద తనిఖీ కోసం యూనివర్సిటీ తరఫున సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరారు.గవర్నర్ కార్యక్రమానికి హాజరయ్యే వారి పేర్ల జాబితాను ముందే సమర్పించాలన్నారు.అనంతరం యూనివర్సిటీ వీసీ ఉమేష్ కుమార్ మాట్లాడుతూఈనెల 7న ఉదయం శాతవాహన యూనివర్సిటీ స్నాతకోత్సవంలో ముఖ్య అతిథిగా గవర్నర్ పాల్గొంటారన్నారు. ఉదయం 10 గంటల వరకు చేరుకుంటారన్నారు. మరో అతిథి ప్రొఫెసర్ బీ.జే రావు హాజరవుతున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు విద్యార్థులకు గోల్డ్ మెడల్, పీహెచ్ డీ పట్టాలు ప్రదానం చేస్తారన్నారు. అనంతరం గవర్నర్ ప్రసంగం ఉంటుందన్నారు. పలు కార్యక్రమాల అనంతరం సెమినార్ హాల్ ప్రారంభిస్తారన్నారు. కార్యక్రమం సవ్యంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.ఈ సమావేశంలో డీఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, డిసిపి వెంకటరామిరెడ్డి, ఏసీపీలు పోలీసు, వైద్య, విద్య , రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో వనరుల కేంద్రం, టీసాట్, టిఎస్జిహెచ్ఎంఎస్ వార్షిక విద్యార్థి పోటీలు మంగళవారం రోజున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని వివిధ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను కనబరిచారు. ఈ పోటీల్లో క్విజ్, వ్యాసరచన, వక్తృత్వం వంటి విభాగాల్లో విద్యార్థులు చురుకుగా పాల్గొని సమాజం పట్ల తమ ఆలోచనా శక్తిని, విద్యా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. వక్తృత్వ పోటీలో జెడ్పీహెచ్ఎస్ పూడూరు విద్యార్థిని జి. అనూహ్య ప్రథమ స్థానాన్ని సాధించగా, జెడ్పీహెచ్ఎస్ గర్ల్స్ కొడిమ్యాల విద్యార్థి కె. శివ కుమార్ ద్వితీయ స్థానం, జెడ్పీహెచ్ఎస్ నాచుపల్లి విద్యార్థి జె. శ్రీహర్ష తృతీయ స్థానాలను దక్కించుకున్నారు. వ్యాసరచన పోటీలో జెడ్పీహెచ్ఎస్ గర్ల్స్ కొడిమ్యాల విద్యార్థిని ఎం. గౌతమీ ప్రథమ స్థానం, జెడ్పీహెచ్ఎస్ నామిలికొండ విద్యార్థిని బి. అక్షయ ద్వితీయ స్థానం, జెడ్పీహెచ్ఎస్ పూడూరు విద్యార్థి జి. అశ్విన్ తృతీయ స్థానాలను గెలుచుకున్నారు. క్విజ్ విభాగంలో జెడ్పీహెచ్ఎస్ నాచుపల్లి బృందం ప్రథమ స్థానం, జెడ్పీహెచ్ఎస్ తిర్మలాపూర్ బృందం ద్వితీయ స్థానం, జెడ్పీహెచ్ఎస్ పూడూరు బృందం తృతీయ స్థానం సాధించాయి. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా హాజరైన మండల విద్యాధికారి ఐతా శ్రీనివాస్, విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించి విద్యార్థులు క్రమశిక్షణతో పాటు సృజనాత్మక ఆలోచనలను పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమ నిర్వహణలో ఆర్గనైజర్ గా జడ్పీహెచ్ఎస్ నాచుపల్లి ప్రధానోపాధ్యాయుడు జి. బాబు రావు వ్యవహరించారు. అలాగే వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, సీఆర్పీలు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కల్యాణం

రుద్రంగి ప్రభాత వార్త:





రుద్రంగి మండల కేంద్రంలో భక్త ప్రహ్లాద పర్వతం పై వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణోత్సవం మంగళవారం సాయంత్రం అశ్విని నక్షత్రయుక్త మేషలగ్న గోధూళిక సుముహూర్తమున అత్యంత వైభవంగా జరిగింది. నలుమూలల నుండి భక్తుల అధిక సంఖ్యలో హాజరైయ్యారు. అంతకు ముందు ఆలయ చైర్మెన్ కొమిరె శంకర్ దంపతులు పట్టు వస్త్రాలు ఊరేగింపుగా తీసుకువచ్చి స్వామి వారికి సమర్పించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించే కల్యాణోత్సవం పురస్కరించుకుని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఉత్సవ మూర్తులను సాయంత్రం వేళలో వేద పండితులు తీగుళ్ళ శ్రీనివాస్ శర్మ తదితర వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛరణల మధ్య అర్చకులు ఆలయాల నుంచి బయటకు తీసుక వచ్చారు. సనాతన సాంప్రదాయ రీతిలో అర్చకులు ఉత్సవ మూర్తులను కళ్యాణ వేదిక పైన ఆశీనులు చేశారు. అర్చకులు శాస్త్రోక్తంగా స్వామివారి కల్యాణోత్సవం వైభవంగా జరిపించారు. వందలాది మంది భక్తులు స్వామి వారిని దర్శనం చేసుకుని కట్న కానుకలు, ఒడి బియ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కళ్యాణ వేడుకలో ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## అల్ఫోర్స్‌లో ముందస్తు కార్తికపౌర్ణమి వేడుకలు

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:



కార్తీక మాసం అత్యంత పవిత్రమైనదని, సకల శుభాలకు గొప్ప మాసమని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ పాఠశాలలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని ముందస్తుగా నిర్వహించినటువంటి వేడుకలకు ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. పవిత్రమైన కార్తీకమాసంలో అనేక పూజలను, వ్రతాలను నిర్వహిస్తారని వీటివలన పాపాల నుండి విముక్తి పొందడమే కాకుండా అష్టైశ్వర్యాలతో పాటు ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయన్నారు. ఈ మాసంలో ప్రతి దినం చాలా పవిత్రమైనదని ప్రతిరోజు కార్తీక పురాణాన్ని చాలా ప్రాంతాల్లో పఠించడం జరుగుతుందన్నారు. ఈ సాంప్రదాయం నేటికీ కొనసాగడం చాలా గొప్ప విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రీడ్ ఇండియా సెలబ్రేషన్ పోటీలో పారమిత విద్యార్థుల ప్రతిభ

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



నగరంలోని మంక మ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి రాచమల్ల ఆద్య, 8వ తరగతి చదువుతున్న గాదం సుధీక్ష దేశ వ్యాప్తంగా నిర్వహించిన రీడ్ ఇండియా సెలబ్రేషన్ అంతర్జాతీయ స్థాయి పోటీలో పాల్గొని రెండవ రౌండ్ కు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానో పాధ్యాయుడు బాలాజి ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు. దేశవ్యాప్తంగా విద్యార్థులలో పుస్తక పఠనంపై ఆసక్తి కలిగించి విద్యార్థులలో ఉన్న నైపుణ్యాలను వెలికితీయాలనే ఉద్దేశ్యంతో రీడ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో చదువు.. ఆలోచించు.. స్పందించు.. అనే లక్ష్యంతో పోటీలను నిర్వహిస్తున్నారనీ తెలిపారు.దేశ వ్యాప్తంగా ఎంపిక కాబడిన మొదటి 91 విజేతలలో పారమిత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఉండడం జిల్లాకు గర్వకారణమని ప్రధానోపాధ్యాయుడు బాలాజీ ఆనందం వ్యక్తం చేశారు.రీడ్ ఇండియా సెలబ్రేషన్ పోటీలో అద్భుత ప్రతిభ కనబరచిన విద్యార్థులను పాఠశాల అధినేత డా.ఇనుగంటి ప్రసాదరావు, పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, రశ్మిత, వినోదరావు, వి.యు.ఎం ప్రసాద్, హనుమంతరావు, ప్రశాంత్, కవిత, సమన్వయ కర్త శ్రీనాథ్, గైడ్ టీచర్ చంద్రసేన, ఉపాధ్యాయులు అభినందించారు.

## ఉద్యోగాల కోసం అవగాహన కార్యక్రమం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రం ఎస్సీ స్టడీ సర్కిల్ లో టామ్ కాం ఆధ్వర్యంలో మంగళవారం రోజున జర్మనీ ఎలక్ట్రిషియన్ ఉద్యోగాల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో దాదాపు 200 మంది పాల్గొని తమ పేర్లను నమోదుచేసుకున్నారు. ఈ కార్యక్రమములో జిల్లా ఉపాధికల్పన అధికారి బింగి సత్తమ్మ ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ నరేశ్,టి.లింగమూర్తి సీనియర్ సహాయకులు,కె సదానందం జూనియర్ సహాయకులు,కుమారి ఆర్.ప్రసన్నజూనియర్ సహాయకులు టాంకాం హైదరాబాద్ ప్రతినిధులు పాల్గొన్నారు.



# టీచర్ మందలించాడని.. గడ్డి విషం మందు త్రాగిన ఇరువురు విద్యార్థులు

**చావు బ్రతుకుల మధ్య ఆసుపత్రిలో చేరిక..**
**వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరలింపు..**

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** విద్యబుద్ధులు చెప్పే గురువు మందలించాడని ఇద్దరు విద్యార్థులు గడ్డి మందు విషంతాగి ప్రభుత్వ బాస్ పాఠశాలలో ఆత్మహత్యయత్నానికి పాల్పడిన సంఘటన జమ్మికుంట పట్టణాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. తెలంగాణ రాష్ట్రంలో " బాస్ " అంటేనే బంగారు గుడ్లు పెట్టే పాఠశాలలుగా మారాయి. బెస్ట్ అవలెబుల్ స్కూల్ అన్న పదాన్ని తుంగలో తొక్కి. బాస్ పథకం కింద ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు ప్రతియేట రాష్ట్రంలో వందలాది కోట్ల రూపాయలు దండుకుంటున్నాయి. ఎస్సి, ఎస్టి విద్యార్థులు ఈ పథకానికి అర్హులు. ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాల పనితీరు సక్రమంగా లేక విద్య బోధించే ఫ్యాకల్టీ లేక, అంతకుమించి సర్కారు ఇచ్చిన మెనును తుంగలో తొక్కి.. చారు, దపడంతో భోజనాలు పెట్టడంతో ఈ బెస్ట్ అవలెబుల్ స్కూల్ల కింద ఎంపికైన విద్యార్థులు పాఠశాలలో ఉండకుండా సంవత్సరానికి మూడు సార్లు (క్వాటర్లీ, హాఫ్ ఈయర్లి, ఈయర్లి) పరీక్షలు రాయడానికి వచ్చి ఇంటి వద్ద వారి సొంత పనులు చేసుకుంటున్నారు. దంచిన తల్లికి.. బుక్కిందే కూలీ అన్నట్లుగా సర్కారు సొమ్ము ఒక్కొక్క పాఠశాలకు కోటి 50లక్షల నుండి మూడు కోట్ల వరకు వస్తే ఈయేదు లేకుంటే.. వచ్చేయేదు ఎప్పటికైన విద్యాశాఖ అధికారుల ముడుపులు పోను.. బాస్ పాఠశాలల యాజమాన్యాలకు ఈ స్కీం బంగారు గుడ్లు పెట్టే బాతులాగా మారిపోయాయి. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని బెస్ట్ అవలెబుల్ స్కూల్ కింద రాష్ట్ర ప్రభుత్వం స్వామి వివేకానంద (ఎస్‌వి) పాఠశాలకు గత 15సంవత్సరాల క్రితమే ఈ స్కీం వర్తింపజేసింది. ఈ పథకం కింద 165మంది విద్యార్థులు ఈ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నారు. ఏ ఒక్కరోజు కూడా ఈ పాఠశాలలో 50మంది విద్యార్థులు హాస్టల్లో ఉండరు. ఎక్కువ శాతం విద్యార్థులు పాఠశాల బస్సులో డే స్కాలర్‌గా వచ్చిపోతుంటారు. వీణవంక ప్రాంతానికి చెందిన ఇద్దరు రాంచరణ్, చరణ్ అనే తొమ్మిదోవ తరగతి విద్యార్థులు హాస్టల్లో ఉంటూ చెడు అలవాట్లకు (సిగిరెట్లు తాగడం) అలవాటు పడ్డారని పాఠశాల ఉపాధ్యాయుడు ఇద్దరు విద్యార్థులను సోమవారం ఉదయం వారిని తీవ్రంగా మందలించాడు. తెల్లవారు పేరేంట్స్‌ను తీసుకురావాలని ఉపాధ్యాయుడు భయం చెప్పడంతో ఒక్కసారిగా భయబ్రాంతులకు గురైన విద్యార్థులు సోమవారం సాయంత్రం హాస్టల్ నుండి తప్పించుకుపోయి రైతులు పంట చేన్లలో వేసే గడ్డి మందు హాఫ్ లీటర్ గడ్డి మందు (పే ఔట్) ను కొనుగోలు చేసి ఎవరికి తెలియకుండా యధావిధిగా హాస్టల్‌లోకి ప్రవేశించి, అందరితో భోజనం చేసి పడుకున్నారు. రాత్రి పొద్దుపోయాక ఇద్దరు విద్యార్థులు రాంచరణ్, చరణ్‌లు రెండు జంబో ప్లాస్టిక్ గ్లాసులలో చెరి గ్లాసేడు గడ్డి మందు పోసుకుని తాగినట్లు విద్యార్థులు ఆసుపత్రిలో విలేకరులకు తెలిపారు. ఆ తదుపరి వాంతులు కావడంతో పక్కనే ఉన్న విద్యార్థులు ఉపాధ్యాయులకు తెలపడంతో ఆ రాత్రి సంఘటన తెలుసుకున్న యాజమాన్యం హుటాహుటిన హాస్టల్ విద్యార్థులను ఆ పక్కనే ఉన్న సంజీవని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఇద్దరు విద్యార్థులు ఎమర్జెన్సీ వార్డులో చికిత్స పొందుతున్నారు. ఈ సంఘటన మంగళవారం







ఉదయం జమ్మికుంట పట్టణంలో ఒక్కసారిగా దావనంలా వ్యాపించింది. అటు విద్యార్థుల తల్లిదండ్రులు ఆసుపత్రి చేరుకోగా, సంఘటన స్థలానికి హుజురాబాద్ సబ్ డివిజన్ పోలీస్ అధికారి వి మాధవి, జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ హుటాహుటిన ఆసుపత్రి చేరుకున్నారు. జరిగిన సంఘటనపై చికిత్స పొందుతున్న విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సంఘటనకు పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యం వల్లనే జరిగిందని విద్యార్థుల ఆత్మహత్య యత్నానికి యాజమాన్యామే కారణమని పలు విద్యార్థి సంఘాలు పాఠశాల ముందు బైఠాయించి ఆందోళనకు దిగారు. విద్యార్థులు చికిత్సకు స్పందిస్తున్నారని, ముందున్న ముప్పును పసిగట్టి వరంగల్ ఎంజిఎం పెద్ద ఆసుపత్రికి పంపుతున్నట్లు సంజీవని ఆసుపత్రి వైద్యులు వెల్లడించారు.

**విద్యార్థులు గడ్డి మందు కోసం హాస్టల్ నుండి బయటకి ఎలా వెళ్లారు..?**

ఎస్‌వి బాస్ పాఠశాలలో కొంతమంది విద్యార్థులు చెడు అలవాట్లకు గురవుతున్నారని, తోటి విద్యార్థులు పాఠశాల యజమాన్యం దృష్టికి తీసుకురావడంతో ఆ సంబంధిత విద్యార్థులపై నిఘా పెట్టిన యాజామాన్యం ఇద్దరు విద్యార్థులు సిగరెట్ తాగుతున్నారని వారిద్దరిని ఉపాధ్యాయులు పట్టుకుని గట్టిగా మందలించడంతో ఆ ఇద్దరు విద్యార్థులు విషంత్రాగి ఆత్మహత్య యత్నం (దురాఘతానికి) పాల్పడ్డారు. దీనితో భయాబ్రాంతులకు గురైన విద్యార్థులు అదే రోజు సోమవారం సాయంత్రం బలహీనమైన ఆలోచనతో తల్లిదండ్రులు పాఠశాలకు వస్తే.. అందరి ముందు సిగ్గుపోతుందని, మనోవేదనకు గురై గడ్డి విషం మందు కొనుక్కోవడానికి బయటకు వెళ్లివచ్చారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, వార్డెన్లు, తోటి విద్యార్థులు అందరు ఉండగానే రాంచరణ్, చరణ్‌లు ఎలా బయటకు వెళ్లగలిగారు..? విద్యార్థులపైన పాఠశాల యజమాన్యానికి పర్యవేక్షణ లేదని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి.

**అవమానం భరించలేకనే గడ్డిమందు తాగారు..**

ఎస్‌వి పాఠశాలలో ప్రిన్సిపల్ విద్యార్థుల అందరి ముందు బండబూతులు తిట్టి, వీపరీతంగా అందరి ముందు చితకబాదడంతో అవమానం భరించలేక ఇద్దరు విద్యార్థులు గడ్డి మందు తాగారని రాంచరణ్, చరణ్‌కుమార్ తండ్రులు బండి తిరుపతి, కేతిరి శంకర్‌లు మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేసారు. తమ బిడ్డలను విచక్షణ రహితంగా తోటి విద్యార్థుల ముందు చితకబాది అవమానించిన పాఠశాల ఉపాధ్యాయులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని వారి తల్లిదండ్రులు డిమాండ్ చేసారు.

**మైనర్లకు విషపూరితమైన గడ్డిమందు ఇచ్చిన షాపు యజమాని ఎవరు..?**




కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిబంధనల మేరకు ఫర్టిలైజర్ షాపు యాజమాన్యాలు 21సంవత్సరాలు వయస్సు దాటని స్త్రీ, పురుషులకు క్రిమిసంహారక మందులను విక్రయించరాదన్నది.. ఫర్టిలైజర్ షాపులకు ఉండవల్సిన మొదటి నిబంధన. ఆ నిబంధనలను తుంగలో తొక్కి 14సంవత్సరాల వయస్సున్న మైనర్లకు ఎలా క్రిమిసంహారక మందులు అమ్మారన్నది. ఇక్కడ ఉత్పన్నమవుతున్న మొదటి ప్రశ్న. విద్యార్థులు కొనుగోలు చేసిన ఫర్టిలైజర్ షాపు యజమానిని విచారణ జరిపి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

**ఎస్‌వి పాఠశాలపై జిల్లా కలెక్టర్ స్వయంగా విచారణ జరపాలి..**

జమ్మికుంట పట్టణంలోని స్వామి వివేకానంద (ఎస్‌వి) పాఠశాలపై బెస్ట్ అవలెబుల్ స్కూల్ స్కీం కింద గత 15సంవత్సరాలుగా ప్రతియేట ఎంతమంది విద్యార్థులను ప్రభుత్వం ఈ పాఠశాలకు కోట కేటాయించింది. ఎంతమంది విద్యార్థులు ఈ పాఠశాలలో చదివిన వివరాలు, వీరికి వచ్చిన 15సంవత్సరాల కోట్లాది రూపాయల సొమ్ముపై పాఠశాలలో జరిగిన అనేక సంఘటలనపై విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు గతంలో పలుమార్లు ఫిర్యాదులు చేసిన అధికారులు పట్టించుకోలేదని, ఈ పాఠశాలలో ఎస్సి, ఎస్టి విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి స్వయంగా విచారణ జరపాలని పట్టణంలోని పలు విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయి.

## ఇసుక ట్రాక్టర్ల పట్టివేత... కేసు నమోదు...

**వీణవంక, ప్రభాత వార్త:** కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం ఊటూరు గ్రామానికి చెందిన బుర్ర అరవింద్, అదే మండలంలో ఎగురు పల్లి గ్రామానికి దినకోట సంపత్ లు ఎలాంటి అనుమతులు లేకుండా ఏపి 15 టిసి 2533, టిఎస్ 02 ఈహెచ్ 6123 నంబర్ గల ట్రాక్టర్లలో ఇసుక రవాణా చేస్తుండగా మంగళవారం వీణవంక మండలంలోని మామిడాలపల్లి గ్రామంలో గస్తీ కి వెళ్లిన పోలీసులకు ఎదురు రాగా, వాటిని స్టేషన్ కు తరలించి యాజమానుల పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు.




## ఆలయ ఫౌండేషన్ చొరవ

**-- వృద్ధురాలికి ఆక్సిజన్ కాన్సెంట్రేటర్ అందజేత**



**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:** హుజురాబాద్ నియోజకవర్గం ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన గుడి వసంత (75) అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరారు. ఆమెకు అత్య వసరంగా ఆక్సిజన్ కాన్సెంట్రేటర్ అవసరం ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న ఆలయ ఫౌండేషన్ మార్గ దర్శకులు, ఐఎఎస్ అధికారి పరికిపండ్ల నరహరి చొరవతో ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ తక్షణమే స్పందించారు. గుడి వసంతకు అవసరమైన ఆక్సిజన్ కాన్సెంట్రేటర్‌ను ఆలయ ఫౌండేషన్ ద్వారా అందించారు. ఆలయ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు ఆలయ ఫౌండేషన్ గత పది సంవత్సరాలుగా ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్ జిల్లాల్లో విద్య, వైద్యం, ఉపాధి కార్యక్రమాలు నిర్వహిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు, వికలాంగులకు జైపూర్ ఫుట్ పంపిణీ, తలసేమియా వ్యాధి చిన్నారుల కోసం రక్తదాన శిబిరాలు వంటి సేవా కార్యక్రమాలను ఫౌండేషన్ నిరంతరం నిర్వహిస్తోంది. ఈ సహాయ కార్యక్రమాలలో ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు పెద్ది కుమార్, పోరెడ్డి కిషన్ రెడ్డి, గుడి శ్రీధర్ రెడ్డి, ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ నేత పాల్గొన్నారు.

## మా కాలనీ సమస్యలు పరిష్కరించాలని కాలనీ వాసుల ర్యాలీ

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**




హుజురాబాద్ మున్సిపాలిటీలో బుడగ జంగం కాలనీ వాసుల సమస్యలు ఎప్పుడు పరిష్కరిస్తారని కాలనీ వాసులు కోరుతూ మంగళవారం హుజురాబాద్ మున్సిపాలిటీ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు మాట్లాడుతూ బేడ బుడగ జంగాల కాలనీ అభివృద్ధి పై దశాబ్దాలుగా పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. గత 40 ఏళ్లుగా కాలనీ అభివృద్ధికి నోచుకోలేదని, కేవలం ఎన్నికల ముందు హామీలు ఇచ్చి ఆ తర్వాత మర్చిపోతున్నారని ఆయన అన్నారు. తమ ప్రాంతంలో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు, మిషన్ భగీరథ పైప్‌లైన్లు, వీధి లైట్లు లేకపోవడంతో వర్షాకాలంలో మురికి నీరు నిలిచిపోయి ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలను స్థానిక నాయకులు, అధికారులు, కలెక్టర్ల దృష్టికి ఎన్నోసార్లు తీసుకెళ్లినా ప్రయోజనం లేకపోయిందని ఆయన అన్నారు. నిరుపేదలకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు చేయాలని, కాలనీలో తక్షణమే సిసి రోడ్లు, డ్రైనేజీ, వీధి లైట్లు, స్మశాన వాటిక, కమ్యూనిటీ హాల్ నిర్మించాలని, మున్సిపాలిటీకి మంజూరైన రూ. 15 కోట్ల నిధుల నుండి తమ కాలనీ అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని, అభివృద్ధి ఉన్న చోటనే కాకుండా, అభివృద్ధి లేని ప్రాంతాలనూ డెవలప్ చేయాలని ఆయన అన్నారు. తమ సమస్యలను పరిష్కరించని పక్షంలో త్వరలో కాలనీవాసులతో అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బేడ బుడగ జంగం కాలనీ వాసులు పాల్గొన్నారు.

# సిపిఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి

**సిపిఐ మాజీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి**

గోదావరిఖని, ప్రభాతవార్త:

సిపిఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ మాజీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పెద్దపల్లి జిల్లా కౌన్సిల్ సమావేశం కే.కనకరాజు అధ్యక్షతన స్థానిక భాస్కరరావు భవన్‌లో మంగళవారం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ మాట్లాడారు. పేద ప్రజల కోసం, స్వాతంత్ర సాధన కోసం పోరాడిన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఈ సంవత్సరం డిసెంబర్ 26న శత వసంతాలు నిండుతున్న సందర్భంగా ఖమ్మంలో ఐదు లక్షల మందితో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయబోతున్నామని వారన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర పార్టీ శతాబ్ద ఉత్సవాల జీపూ జాత ఆదిలాబాద్ జోడేఘాట్ నుండి ప్రారంభమై రాష్ట్రమంతా నిర్వహిస్తామని, అందులో భాగంగా నవంబర్ 16 తేదీన గోదావరిఖని, పెద్దపల్లి, సుల్తానాబాద్ ప్రాంతాలకు వస్తుందని, అధిక సంఖ్యలో కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు,



పార్టీ, ప్రజాసంఘాల నాయకులు, పార్టీ సానుభూతిపరులు, ప్రజలు, కార్మికులు హాజరై ఈ జాతాను విజయవంతం చేయాలని, ఉత్సవాల సందర్భంగా ఒక వాతావరణాన్ని తయారు చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, రాష్ట్ర సమితి సభ్యులు గౌతమ్ గోవర్ధన్, గోషిక మోహన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి సునీల్ , తాళ్లపల్లి మల్లయ్య, మడ్డి ఎల్లయ్య, మార్కపురి సూర్య, తాళ్లపల్లి లక్ష్మణ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు వైవి రావు, మాటేటి శంకర్, రామచందర్, జిగురు రవీందర్, ఆరేపల్లి మానస్ కుమార్, బాలసాని లెనిన్, రేణికుంట్ల ప్రీతం, కల్లెపల్లి నవీన్,చంద్రశేఖర్, రంగు శ్రీనివాస్, తొడుపునూరి రమేష్ కుమార్ పాల్గొన్నారు.

# 3వ రోజు లక్ష దీపారాధన మహోత్సవం

గోదావరిఖని, ప్రభాతవార్త:



మార్కండేయ కాలనీలోని మార్కండేయ శివాలయంలో లక్ష దీపారాధన మహోత్సవం మూడవ రోజు సోమవారం ఘనంగా జరిగింది. ఉత్సవ కమిటీ అధ్యక్షులు మంచికట్ల బిక్షపతి ఆధ్వర్యంలో ఈ మహోత్సవాన్ని నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు రాఘవాచార్యులు, పూజారులు శ్రావణ్ కుమార్, సత్యనారాయణలచే రుద్రాభిషేకం, లింగోద్భావం, జ్యోతి ప్రజ్వలన చేసి స్వామివారికి పూలమాలలచే అలంకరించారు. కాంగ్రెస్ పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం 20వేల దీపాలను భక్తులచే వెలిగించి కార్తీక మాసం విశిష్టతను భక్తులకు ఆలయ ప్రధాన అర్చకులు రాఘవాచార్యులు వివరించారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి చీరలను దీపోత్సవంలో పాల్గొన్న భక్తుల పేర్లను కాంగ్రెస్ పార్టీ మాజీ ఫ్లో లీడర్ మహంకాళి స్వామి డ్రా తీయగా దేవరకొండ రాణి, అనంతుల లాస్య, ఉత్సవ కమిటీ అధ్యక్షులు మంచికట్ల బిక్షపతి, ప్రధాన అర్చకులు రాఘవాచార్యులు అందజేసి ఆశీర్వచనం అందించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి బండారి రాజమల్లు, కోశాధికారి గడ్డం రవి గౌడ్, ముఖ్య సలహాదారులు కొండి లక్ష్మీ ␣ ␣ ృపతి, కొక్కిరాల శ్రీనివాస్, ఉత్సవ కమిటీ సభ్యులు తాటిపాముల రాజేష్, లెంకల రాజిరెడ్డి, తోకల మల్లయ్య, బోయిని కొమరయ్య, కుంట రామన్న, కానుకంటి నారాయణ, ఎల్లయ్య, ఆర్ఎస్ మూర్తి, దారా శ్రీనివాస్, గుండేటి సతీష్, కిషన్, ఓదెల రాజేందర్, చిలక శ్రీనివాస్, సిరిపురం రమేష్, మాటేటి సతీష్, బొద్దుల వేణు తదితరులున్నారు.

# ఛలో ఢల్లీని జయప్రదం చేయండి

**జిల్లా అధ్యక్షులు కట్టేకోలా మధు**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



రాజ్యాంగ హక్కుల సాధన కోసం ఈ నెల 26న జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో చేపట్టనున్న ఛలో ఢల్లీని జయప్రదం చేయాలని జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కట్టేకోలా మధు పిలుపునిచ్చారు. మంగళవారం పెద్దపల్లి పాత మండల పరిషత్ కార్యాలయంలో ఛలో ఢల్లీ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ పార్లమెంట్‌కు అంబేద్కర్ పేరు పెట్టాలని, జాతీయ స్థాయిలో మాలల కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ చట్టం తీసుకొని రావాలని, ఎస్సీ రిజర్వేషన్ స్థానాన్ని 15 నుండి 20 శాతానికి పెంచాలన్నారు. ఢల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగే సభలో మాలలు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆముల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు మద్దెల నర్సయ్య, గీస రాజు, రామకృష్ణ, రాజన్న, సురేష్, సాంబ శివ రావు, అప్పల పోచమల్లయ్య తదితరులున్నారు.

## పెద్దమ్మ తల్లి గుడికి 10 వేల విరాళం అందించిన పడాల



**సుల్తానాబాద్, ప్రభాతవార్త** మండలంలోని చిన్న బొంకూర్ ముదిరాజ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతుప్నరివార సహిత శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ దేవతా ప్రతిష్ఠా మహోత్సవంలో గర్రెపల్లి మాజీ సర్పంచి కాంగ్రెస్ నాయకుడు పడాల అజయ్ గౌడ్ పెద్దమ్మతల్లి దేవాలయానికి 10 వేల ను విరాళంగా ముదిరాజ్ సంఘం నాయకులకు అందజేశారు. పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో అందరు అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు కులస్తులు తదితరులు పాల్గొన్నారు




## డ్రైవింగ్ శిక్షణ కోర్సు కోసం దరఖాస్తుల ఆహ్వానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త



సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని జిడికె 7 ఎల్ఇపి గని పరిసర, ప్రభావిత ప్రాంతాల యువత కోసం డ్రైవింగ్‌లో శిక్షణ ఇవ్వనున్నట్లు ఏరియా అధికార ప్రతినిధి, ఎజిఎం పర్సనల్ పి.అరవింద్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. 18 సంవత్సరాలు పైబడిన స్త్రీ, పురుషులు ఈ శిక్షణకు దరఖాస్తు చేసుకోవచ్చని, ఈ కోర్సు పూర్తి చేసిన తరువాత అభ్యర్థులకు లైట్ మోటర్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ అందజేయబడుతుందని తెలిపారు. వీర్లపల్లి, మరేడుపాక, విట్టల్ నగర్, రమేష్ నగర్, అల్లూర్, పోతనకాలనీ ప్రాంతాల యువతకు వర్తిస్తుందని పేర్కొన్నారు. ఆసక్తి గల వారు ఈ నెల 7లోపు తమ దరఖాస్తులను ఆర్జీ 2 జిఎం కార్యాలయంలోని పర్సనల్ డిపార్ట్‌మెంట్‌లో గల ఎజిఎం పర్సనల్ కార్యాలయంలో అందజేయాలని తెలిపారు.

## జాబ్ మేళాకు విశేష స్పందన

ప్రైవేట్ రంగంలోని ఉపాధి అవకాశాలను వినియోగించుకోవాలి

**జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్**

పెద్దపల్లి,ప్రభాతవార్త:



పెద్దపల్లి కలెక్టరేట్‌లోని జిల్లా ఉపాధి కార్యాలయంలో మెడ్ ప్లస్ కంపెనీ మంగళవారం నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. వివిధ ప్రాంతాల అభ్యర్థులు ధృవ పత్రాలతో పాల్గొని, కంపెనీ ప్రతినిధులు ఎంపిక విధానం, ఉద్యోగం గురించి వివరించి ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలు కాకుండా ప్రైవేట్ రంగంలో ప్రభుత్వం కల్పిస్తున్న ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, మెడ్ ప్లస్ కంపెనీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూలును సందర్శించిన అధికారి

సుల్తానాబాద్, ప్రభాతవార్త



మండలంలోని గర్రెపల్లి మోడల్ స్కూల్ ను మంగళవారం ఇంటర్మీడియట్ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ స్పెషల్ ఆఫీసర్ రమణారావు సందర్శించారు. పిల్లల హాజరు శాతం, వివిధ రకాల రికార్డులను, ప్రాక్టికల్ ల్యాబ్ లను పరిశీలించారు. ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి బోధన విధానాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గోల్డి బాల్బీర్ కౌర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉపన్యాస,వ్యాసరచన పోటీలు

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో విద్యార్థులకు ఉపన్యాస,వ్యాసరచనపోటీలు నిర్వహించారు.పోటీల్లో గెలు పొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు.వ్యాసరచన పోటీల్లో మొదటి బహుమతిగా రసాజ్ఞ వడకాపూర్,మానస జూలపల్లి, స్నేహ బాయ్ కుమ్మరి కుంట,ఉపన్యాస పోటీల్లో అక్షర పెద్దాపూర్,శరత్ చంద్రిక జూలపల్లి లు విజేతలుగా బహుమతులు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ సరస్వతి,ఉపాధ్యాయులు లచ్చయ్య,రమేష్,శ్రీనివాస్, సత్యనారాయణ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి యూత్ సభ్యుల చేయూత

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణానికి చెందిన ఒక నిరుపేద వృద్ధుడు మృతి చెందగా పలువురు యూత్ సభ్యులు చేయూతను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతానికి చెందిన ఎలుగు లచ్చయ్య అనారోగ్యముతో మృతి చెందడంతో పాత బస్టాండ్ యూత్ క్లబ్ సభ్యుల సహకారంతో ఆర్థిక చేయూతను అందించారు సొంత ఇల్లు లేని ఆ నిరుపేద కుటుంబానికి మేము ఉన్నామని భరోసా కల్పించారు ఈ మేరకు మృతుని భార్య ఎలుగు రాజవ్వకు 15 వేల నగదును అందజేశారు ఈ సందర్భంగా లచ్చయ్య ప్రతిపట్ల ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపి మోనం పాటించారు ఈ కార్యక్రమంలో పాత బస్టాండ్ యూత్ సభ్యులు కళ్లెం నవీన్ కుమార్ కట్ల రాజీవ్ బూరుగు శ్రీకాంత్ పలువురు యూత్ సభ్యులు పాల్గొన్నారు

## ప్రసూతి సేవలను వినియోగించుకోవాలి

మండల వైద్యాధికారి డాక్టర్ కీర్తన



**చొప్పదండి ప్రభాతవార్త,** చొప్పదండి పట్టణంలోని ఆరోగ్య కేంద్రంలో ప్రసూతి సేవలను వినియోగించుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ కీర్తన అన్నారు ఈ మేరకు మంగళవారం ఆస్పత్రిలో ఒక గర్భిణీ స్త్రీకి సుఖ ప్రసాదం చేసిన అనంతరం మాట్లాడారు ఆసుపత్రిలో ప్రసవాలను చేస్తున్నావ ని వీటిని వినియోగించుకోవాలని కోరారు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించవద్దని ప్రభుత్వ ఆసుపత్రులలో చికిత్సలను చేపించుకోవాలని కోరారు అందుబాటులో అన్ని రకాల వైద్య సదుపాయాలు ఉన్నాయని తెలిపారు ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని కూడా మహిళలు వినియోగించు కోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సి హెచ్ ఓ ఎం వెంకటస్వామి సూపర్వైజర్ శ్రీదేవి జాకీర్ హుస్సేన్ పలువురు ఆసుపత్రి సిబ్బంది ఆశ వర్కర్లు పాల్గొన్నారు

## నేడు జ్ఞాన సరస్వతి ఆలయంలో కార్తీక పౌర్ణమి ప్రత్యేక పూజలు

ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి





**చొప్పదండి ప్రభాతవార్త,** చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఉదయం నుండి నిర్వహిస్తామని ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్ లు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారికి అభిషేకాలతో పాటు వచ్చిన భక్తులకు పూజా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు అమ్మవారి పల్లకి సేవ మధ్యాహ్నం ఉంటుందని భక్తులు పల్లకి సేవలో అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్న ప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు చొప్పదండి మండలంతో పాటు పలువురు భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని కోరారు అన్న ప్రసాద వితరణకు సహకరించే భక్తులు ఆలయంలో సంప్రదించవలనని కోరారు

## క్రీడల్లో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

కమలాపూర్, ప్రభాత వార్త:



ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, జేఎన్ఎస్ గ్రౌండ్ లో జరిగిన లాన్ టెన్నిస్ క్రీడలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని సిహెచ్ నిహారిక, నెట్ బాల్ క్రీడలలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థిని డి. రుచిత, బి. ప్రవళిక మంచి ప్రదర్శనను ప్రదర్శించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపి కయ్యారు. వీరిని పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. అనిత ఉపాధ్యాయుల బృందం అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీలలో కూడా ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. విద్యార్థుల్లో రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల వ్యాయమా ఉపాధ్యాయుడు రాజు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## విద్యార్థులు మానసిక దృక్పథాన్ని కలిగి ఉండాలి

-- జిల్లా సైకియాట్రిస్ట్ కె. ప్రహర్షిత్



**కమలాపూర్, ప్రభాత వార్త:** ప్రతి విద్యార్థి సమస్యలను ఎదుర్కొనేటప్పుడు మానసిక దృక్పథాన్ని కలిగి ఉండాలని జిల్లా సైకియాట్రిస్ట్ ప్రహర్షిత్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. పిఎం శ్రీ కమలాపూర్ తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ అనిత ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు సూసైడ్, ప్రివెన్షన్ స్ట్రెస్ మేనేజ్మెంట్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ భవిష్యత్తులో ఉన్నతులుగా ఎదిగేందుకు కృషి చేయాలన్నారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్నటువంటి విద్యార్థి సమస్యలపై అవగాహన కల్పించారు. ఆందోళన, డిప్రెషన్ స్థితి నుంచి ఎలా బయటపడాలో మార్గాల గురించి వివరించారు. విద్యార్థిని, విద్యార్థులు మానసికంగా బలహీనంగా నిస్సహాయ స్థితిలో ఉన్నప్పుడు డిజిటల్ టెలీ మానస్ నెంబర్ 14416 ను ఏ విధంగా ఉపయోగించాలో తెలియజేశారు. అనంతరం ప్రిన్సిపాల్ అనిత మాట్లాడుతూ విద్యార్థులు మానసిక ఆరోగ్యాన్ని పెంచుకోవాలని, తద్వారా సమస్యలను అధిగమించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ ప్రభుత్వ వైద్య అధికారి డాక్టర్ నాగరాజు, విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయుల పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపిక

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలంలోని ఘన్ముకుల మోడల్ స్కూల్ విద్యార్థినిలు ఇటీవల హుజురాబాద్ లో నిర్వహించిన ఎస్జిఎఫ్ ఉమ్మడి జిల్లా స్థాయి స్పీక్ తక్రా పోటీలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి అండర్ – 14 విభాగంలో శ్రీ చందన, అండర్ – 17 విభాగములో హర్షిక లు ఎంపికైనట్లు ఎస్జిఎఫ్ కార్యదర్శి వేణుగోపాల్ మంగళవారం తెలిపారు. త్వరలో మహబూబాబాద్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొంటారని ఆయన వివరించారు. కాగా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన శ్రీ చందన, హర్షిక లను ప్రిన్సిపాల్ మొయిజ్ బేగ్, వ్యాయామ ఉపాధ్యాయుడు షాబీర్ పాషా, స్పీక్ తక్రా కన్వీనర్ కుమార్ తో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.






## టెన్త్ విద్యార్థులకు ఉచితంగా సైకిళ్ల పంపిణీ

మల్యాల ప్రభాతవార్త



ప్రధాని మోడీ కానుకగా కరీంనగర్ ఎంపీ ,కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదినం సందర్భంగా చేపట్టిన టెన్త్ విద్యార్థులకు సైకిల్ పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం మల్యాల మండలం రామన్నపేట, పోత్నార గ్రామాల్లో నిర్వహించారు, ఈ సందర్భంగా టెన్త్ విద్యార్థులకు మల్యాల మండల విద్యాధికారి జయసింహారావు, బీజేపీ అధ్యక్షులు మల్లేశం ఆధ్వర్యంలో ఉచితంగా సైకిళ్ల పంపిణీ చేశారు, కార్యక్రమ లో మాజీ ఎంపిటిసి కొల్లూరి గంగాధర్ నాయకులు వెంకటస్వామి యాదవ్, బొట్ల ప్రసాద్, గడ్డం నడిపి మల్లేశం, కేలేటి రమేష్ ,బొమ్మెన పరమేశ్వర్, సంకుర్తి తిరుపతి, వకలాభరణం మోర్య ,మల్లేశం గడ్డం నాగరాజ్ ,గడ్డం గంగయ్య, నక్క ఆనందం, బండారి రాజు పాల్గొన్నారు,

## ఆర్థిక సహాయం అందజేత

గంగాధర, ప్రభాత వార్త :

మండల కేంద్రంలోని మధురానగర్ చౌరస్తాలో ఆదివారం జరిగిన సదర్ కార్యక్రమంలో ప్రమాదవశాస్తూ గాయపడిన బాలుడిని ఆసుపత్రిలో అడ్మిట్ చేశారు ఈ విషయం తెలుసుకున్న టీ యల్ యువసేన సభ్యులు సామాజికవేత్త తుడి లచ్చన్నకు చెప్పగానే తక్షణ సహాయం కింద 20,000 రూపాయలు టీ యల్ యువసేన సభ్యుల ద్వారా అంద జేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగారపు సత్యనారాయణ, పిట్టల మనోహర్,కోలా అజయ్,పడాల తిరుపతి పాల్గొన్నారు. ఆపదలో ఆదుకున్నందుకు కుటుంబ సభ్యులు తుడి లచ్చన్న ధన్యవాదాలు తెలియజేశారు

## భూసార ఆరోగ్య కార్డులతో రైతులకు ఎంతో మేలు

జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్



**మల్యాల, ప్రభాతవార్త** భూమి యొక్క శక్తి సామర్థ్యాన్ని తెలియజేసే ప్రక్రియలో భాగంగా చేపట్టిన భూసార పరీక్షల ద్వారా అందజేస్తున్న భూమి ఆరోగ్య కార్డుల వల్ల రైతులకు పంటల సాగులో ఎంతో ఉపయోగపడుతుందని, జగిత్యాల జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ అన్నారు, మంగళవారం మల్యాల మండలంలోని మానాల, తాటిపల్లి ,తక్కలపల్లి రైతు వేదికలలో గత సంవత్సరం సేకరించిన పంపిన భూసార నమూనాల పరీక్షలకు సంబంధించిన భూసార ఆరోగ్య కార్డులను ఈ సందర్భంగా ఆయన రైతులకు అందజేశారు, భూసార ఆరోగ్య కార్డుల ఆధారంగా భూమి యొక్క సారము రైతుల వారిగా ఎలా ఉందో తెలుసుకోవచ్చు అని అంతేకాకుండా వారు పండించే పంటలకు అనుగుణంగా ఎంత డిఏపి ఫొటోస్ ఎరువులు ఏ విధంగా వినియోగించాలో తెలుస్తుందన్నారు, ఆరోగ్య కాడలో వలన దుబారా ఖర్చులు కాకుండా అధిక దిగుబడులు రావడానికి సరైన మార్గమని ఆయన పేర్కొన్నారు, కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్, ఏ ఈ ఓ లు మంజుల, శ్రీనివాస్ పాల్గొన్నారు

# పెండింగ్ ఫీజులు విడుదల చేయాలనీ ఒంటి కాలిపై విద్యార్థుల నిరసన

### ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వేములవాడ తెలంగాణ చౌకులో నిరసన కార్యక్రమం

వేములవాడ టౌన్, ప్రభాతవా



విద్యార్థులకు దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు స్కాలర్షిప్లు వెంటనే విడుదల చేయాలని కోరుతూ వేములవాడ తెలంగాణ చౌక్లో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఒంటి కాలిపై నిరసన తెలిపారుఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా జిల్లా అధ్యక్ష,కార్యదర్శి కుర్ర రాకేష్ ,మంద అనిల్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న విద్యారంగనికి ఇచ్చిన హామీలు గాలికొదిలేసిన పరిస్థితి ఉందని అన్నారు. 8,500 కోట్ల పైచిలుకు ఫీజు రీయింబర్స్మెంట్ , స్కాలర్షిప్ పెండింగ్లో ఉండడంవల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే వాటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల దసరాలోగా 600 కోట్లు రిలీజ్ చేస్తామని, దీపావళి తర్వాత 600 కోట్లు రిలీజ్ చేస్తామని మాయమాటలు చెప్పి మాట తప్పారని, ఇప్పటికైనా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రివర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఏఎస్ఎఫ్ఐ నుండి విద్యార్థులతో పోరాటాలు చేస్తామని హెచ్చరించారుఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు పల్లి శ్రీకాంత్, బదవేని రాము, ముద్రకోల శశి కుమార్, తాళ్ళ రాహుల్, ఖాజా పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## బద్ధి పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, ప్రభాతవార్త:



వేమలువాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ బద్ధి పోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు క్యూలైన్లలో బోనాలు నెత్తిన పెట్టుకొని భక్తులు బారులు తీరారు. నైవేద్యం వండుకొని బోనం నెత్తిన పెట్టుకొని ఆట పాటలతో అమ్మవారి ఆలయానికి చేరుకొని భక్తులు బోనాలు సమర్పించుకున్నారు. బద్ధి పోచమ్మకు భక్తులు ఒడి బియ్యం, కల్లు శాఖ పెట్టి మొక్కలను తీర్చుకున్నారు. బద్ధి పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ నేపథ్యంలో క్యూలైన్లను ఈఓ పర్యవేక్షించారు. భక్తుల రద్దీతో బద్ధి పోచమ్మ ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. అమ్మవారి దర్శనానికి 4గంటల సమయం పట్టింది.

# మానసిక ప్రశాంతతతో విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాలి

### రిటైర్డ్ ఎంఈఓ సురేష్ కుమార్ వేములవాడ ఉన్నత పాఠశాలలో వ్యక్తిత్వ వికాసం పై విద్యార్థులకు అవగాహన

వేములవాడ టౌన్, ప్రభాతవా



విద్యార్థులు మానసిక ప్రశాంతతతో పరీక్షకు హాజరుకావాలని అప్పుడే మంచి ఫలితాలు సాధించవచ్చునని రిటైర్డ్ ఎంఈఓ సురేష్ అన్నారు. మంగళ వారం వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏపీఏఐ నేతృత్వంలో పదోతరగతి విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్ర మానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షల సమయంలో ఎలాంటి మానసిక ఒత్తిడి లోనవ్వకుండా ప్రశాంత వాతావరణంలో హాజరుకావాలని సూచించారు. ముఖ్యంగా సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండి సులువైన ప్రణాళిక రూపొందించుకోవాలని ఉపాధ్యాయులు ఇచ్చే విలువైన సూచనలను కూడా స్వీకరించి మంచి ఫలితాలు సాధించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజారత్నం, ఉపాధ్యాయులు మల్లేశం, రవీందర్, కోటేశ్వర్, సలాం, రాజు, హామీద్, బాలకృష్ణ, జ్యోతి, శిరోమణి తదితరులు పాల్గొన్నారు. హెచ్ఎం రాజారత్నం, ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

## మాజీ మంత్రి హరీష్‌రావుకు పరామర్శ

వేములవాడ, ప్రభాతవార్త:



మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును బిఆర్ఎస్ వేములవాడ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి మంగళవారం పరామర్శించారు. మాజీ మంత్రి హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనా రాయణ రావు ఇటీవల కన్నుమూ యగా, హైదరాబాద్‌లోని వారి స్వగృ హంలో, సత్యనారాయణ రావు చిత్ర పటానికి ఆయన పూలమాలలు వేసి, నివాళి అర్పించారు.

## గౌతమ్ మోడల్ స్కూల్‌లో ముందస్తు కార్తీక పౌర్ణమి వేడుకలు

వేములవాడ టౌన్, ప్రభాతవార్త



కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తి వాతావరణం ఉట్టి పడేలా వేములవాడ పట్టణంలోని గౌతమ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ప్రాంగణంలో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమం కన్నుల పండగగా జరిగింది ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు అత్యంత ఉల్లాసంగా భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. పాఠశాల ఆవరణ అంతా దీపారాధనతో నిండిపోయి ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ బూర ఉమా కార్తీక పౌర్ణమి యొక్క గొప్పతనాన్ని ఈ మాసంలో ప్రాముఖ్యతను చక్కగా వివ రించి చెప్పారు. చివరగా విద్యార్థులకు మరియు సిబ్బందికి కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హరికిషన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## మద్యం మత్తులో మహారాష్ట్ర కూలి హంగామా



**చందుర్తి నవంబరు 4: ప్రభాతవార్త** చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో మహారాష్ట్ర లోని నాందేడ్ కు చెందిన ఓ కూలీ రోడ్డుపై వెళ్తున్న వాహనదారుల దాడికి యత్నిస్తూ దుకాణాలలో ఫర్నిచర్ ధ్వంసం చేశాడు. పోలీసుల స్థానికుల కథనం ప్రకారం మర్రిగడ్డ గ్రామంలో మహారాష్ట్రకు చెందిన కూలి పని చేసే కలబండే పండిత్ అనే వ్యక్తి మద్యం మత్తులో ప్రధాన రహదారిలో వెళ్లే వాహనదారులతో పాటు నడుచుకుంటూ వెళ్లే వారిపై దాడీకి యత్నించాడు. గ్రామంలో దుకాణంలోని కౌంటర్ అద్దాలను పగలగొట్టాడు.కొందరు పోలీసులకు సమాచారం అందించడంతో పోలీస్ సిబ్బంది అక్కడికి చేరుకొని పండిత్ ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆ వ్యక్తి పని చేస్తున్న సంబంధిత యజమాని కి అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. తదుపరి చర్య కొరకు ఏఎస్ఐ చంద్ర శేఖర్ పిర్యాదు మేరకు పండిత్ పై పబ్లిక్ నూసాన్స్ కేసు నమోదు చేసి నట్లు ఎస్సై రమేష్ తెలిపారు.

## ఘనంగా ముందస్తు కార్తిక పౌర్ణమి వేడుకలు

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఉపాధ్యాయినిలు మంగళవారం దీపాలు వెలిగించి ముందస్తు కార్తిక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యా యినిలు పాఠశాల ఆవరణలోని తులసి చెట్టుకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగాప్రిన్సిపాల్ హరినాథ్ రాజు మాట్లాడుతూ కార్తిక మాసంలో ప్రతి ఒక్కరు భక్తి శ్రద్ధలతో పౌర్ణమి రోజు పూజలు నిర్వహిస్తారని దానిని ఉద్దేశించి పాఠశాఉపాధ్యాయినిలు పాఠశాల ఆవరణలోని తులసి చెట్టును పూలతో అలంకరించి దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ఎలిగేటి నరేష్, డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేష్, ఉపాధ్యాయినిలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహాల పరిశీలన


చందుర్తి నవంబరు 4: ప్రభాతవార్త

చందుర్తి మండలం మూడపల్లి, నర్సింగపూర్ గ్రామాల్లో ఇందిరమ్మ గృహ నిర్మాణాలను చందుర్తి ఎంపీడీవో రాధ మంగళవారం పరిశీలించారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి, పనులను వేగవంతం చేయాలని లబ్ధిదారులకు సూచించారు. గృహ నిర్మాణాలు చేపడుతున్న లబ్ధిదారులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఖాతాలో డబ్బులు వేయడం జరుగుతుందన్నారు.



## నేడు రామన్నపేటలో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

చందుర్తి అక్టోబర్ 4 ప్రభాతవార్త



చందుర్తి మండలంలో రామన్నపేట, చందుర్తి అటవీ ప్రాంతంలో వెలి సిన శ్రీ గండి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్స వంకు ఆలయం ముస్తాబ యింది. బుధవారం కార్తీక పౌర్ణమిన రోజున శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం ఉదయం 10 గంటలకు అంగరంగ వైభ వంగా నిర్వహిం చనున్నట్లు తెలిపారు. చందుర్తి, రామ న్నపేటలతో పాటు పరిసర గ్రామంలో ప్రజలందరూ ఈ కళ్యాణ మహోత్స వంలో పాల్గొని స్వామి వారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ సభ్యులకు కోరారు. కళ్యాణం అనంతరము అన్నదాన కార్యక్రమం ఉంటుందని మాజీ సర్పంచ్ దుమ్ము అంజయ్య పేర్కొన్నారు.

# పెండింగ్ స్కాలర్‌షిప్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

## మంత్రి క్యాంప్ కార్యాలయం ముట్టడి

మంథని రూరల్ ప్రభాతవార్త:

పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు క్యాంప్ కార్యాలయాన్ని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ముట్టడి చేశారు. మంగళ వారం స్థానిక చౌరస్తా నుండి ర్యాలీగా క్యాంప్ కార్యాలయం వరకు వచ్చి ముట్టడించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. రజినీకాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్య రంగానికి తగిన ప్రాధాన్యత ఇస్తామని హామీలు ఇచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న విద్య రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారనీ పేర్కొన్నారు. పేద బడుగు బలహీన వర్గ విద్యార్థులకు ఇవ్వవలసిన స్కాలర్షిప్ ఫీజు రియంబేర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ, కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థులకు ఉన్నత విద్యకు భరోసా కల్పిస్తూ రియంబర్స్మెంట్ పథకం తీసుకురావడం జరిగింది కానీ తెలంగాణ రాష్ట్రంలో రియంబర్స్మెంట్ పథకాన్ని తీసివేసే కుట్ర జరుగుతుంది ఇది సరైనది కాదని మండిపడ్డారు . పెండింగ్ లో ఉన్న రూ.8025 కోట్ల బకాయిలు విడుదల చేయాలి అని అన్నారు. ఇప్పటికే ప్రభుత్వం యజమానాలతో గతంలో చర్చలు జరిపి



దసరా దీపవళి రూ.1200 కోట్ల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటి వరకు విడుదల చేయలేదన్నారు. యాజమాన్యంలు కళాశాలల నిరవధిక బంద్ కు పిలుపు ఇచ్చిన, కానీ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు కనీసం స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. తక్షణమే రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మంథని నియోజకవర్గములో విద్యార్థులు సమస్యలు పరిష్కారానికి మంత్రి చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు రాజకుమారు,స్మరన్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్ జిల్లా ఉపాధ్యక్షులు రాజ్ కుమార్,నాయకులు సాయి తేజ, లక్ష్మణ్, శశి, కళ్యాణ్, తిరుపతి, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు

# వెంటనే మెడికల్ బోర్డును సింగరేణి యాజమాన్యం పునరుద్ధరించాలి

**◆కార్మికులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదు**

**◆ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



గత 9 నెలలుగా నిలిచిపోయిన సింగరేణి మెడికల్ బోర్డును యాజమాన్యం వెంటనే పునరుద్ధరించాలని ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇన్‌వాలిడేషన్ కానీ కార్మికులకు రివ్యూ మెడికల్ బోర్డు నిర్వహించాలని, మెడికల్ పూర్తయి ఉత్తర్వుల కోసం ఎదురు చూస్తున్న 300 మందికి వెంటనే నియామక ఉత్తర్వులు అందించాలని డిమాండ్ చేశారు. కనీసం 150 మస్టర్ల సర్క్యులర్‌ను వెంటనే రద్దు చేయాలని, కార్మికుల సమస్యల పరిష్కారానికి స్ట్రక్చర్, జేసీసీ సమావేశాలను వెంటనే నిర్వహించాలన్నారు. కార్మికులందరి సొంతింటి కల నెరవేర్చే దిశగా ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. విజిలెన్స్ అధికారులు కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఇది సరికాదన్నారు. ఈ సమావేశంలో యూనియన్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ బదావత్ శంకర్ నాయక్, సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి, వైస్ ప్రెసిడెంట్లు వడ్డేపల్లి దాస్, కె.సదానందం, జనరల్ సెక్రటరీలు ఎండి.అక్రం, వికాస్ కుమార్ యాదవ్, డిప్యూటీ జనరల్ సెక్రటరీలు గడ్డం కృష్ణ, నాచగోని దశరథం గౌడ్, గడ్డం తిరుపతి యాదవ్, మహిళా నాయకురాలు లలిత శ్రీ, సెంట్రల్ నాయకులు వి.అశోక్, సురేష్, మధు, రాజ్ కుమార్, రాజేందర్ తదితరులున్నారు.

## ప్రభుత్వ పెన్షనర్ల సంఘం అధ్యక్షుడిగా మోహన్ శర్మ

మంథని ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు జీవన్ రాజు ఆదేశాల మేరకు మంథని మండల పెన్షనర్ల సంఘం అధ్యక్షుడిగా మంగళవారం అవధాని మోహన్ శర్మను ఏకగ్రీవంగా ఎన్ను కున్నట్లు ఎన్నికల అధికారి నరసింహారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మంథని మండల అధ్యక్షుడిగా అవధాని మోహన్ శర్మ, ప్రధాన కార్యదర్శిగా చందుపట్ల సుధాకర్ రెడ్డి, ఆర్థిక కార్యదర్శిగా మారుపాక సత్యనారాయణ, అసోసియేట్ ప్రెసిడెంట్ గా పోలోజు సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా ఎరుకల పోశం, కొండేల శ్యామల మారుతి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా కుక్కడపు రామయ్య, రామడుగు శైలజ, పబ్లిక్ సెక్రటరీగా ఖాజా మొయినుద్దీన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ఎన్నికల అధికారి నరసింహారావు తెలిపారు.

## 33వ డివిజన్‌లో సందర్శించిన సింగరేణి అధికారులు

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని ఓసిపి 5 ప్రభావిత ప్రాంతం రామగుండం కార్పొరేషన్ 33వ డివిజన్‌లో ఎస్ఓటూజిఎం చంద్రశేఖర్, సివిల్ డిజిఎం వరప్రసాద్, ఎస్ఎస్ఓ వీరారెడ్డి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ కనీస సౌకర్యాలు లేక మూతపడిన సింగరేణి సెక్టర్ 2 కమ్యూనిటీ హాల్‌ను మినీ బ్యాంకెట్ హాల్ గా నిర్మించాలని, ఏళ్లుగా ఖాళీగా ఉన్న స్థలంలో కార్మిక కుటుంబాల కోసం పార్క్ నిర్మించాలని, డివిజన్‌లో రోడ్లు చెడిపోయిన చోట నూతన రోడ్లు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి నాయకులు ఎర్రల రాజయ్య, శ్రీనివాస్, ఉదయ్ తదితరులున్నారు.

## ఎజిఎం పర్సనల్‌గా పదోన్నతి పొందిన అరవిందరావు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 2 పర్సనల్ విభాగాధిపతిగా విధులు నిర్వహిస్తున్న పి.అరవింద రావు డిజిఎం నుంచి ఎజిఎంగా పదోన్నతి



పొందారు. ఈ మేరకు మంగళవారం పదోన్నతి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఏరియా పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు, గని సంక్షేమ అధికారులు ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైపిఎంలు వేణు గోపాల్, వంశీధర్, సంక్షేమఅధికారులు సాయి కృష్ణ, అజీజ్, నరేశ్ తదితరులున్నారు.

# మంథని వార్త

## విద్యార్థులకు మండల స్థాయి పోటీలు

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టిశాట్, తెలంగాణ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మండల స్థాయిలో ఉపన్యాసం, వ్యాస రచన, క్విజ్ పోటీలను నిర్వహించారు. ఉపన్యాస పోటీల్లో జడ్పిహెచ్ఎస్ అడవీ శ్రీరాంపూర్ విద్యార్థిని ఎం.సిరిచందన, వ్యాస రచన పోటీల్లో జడ్పిహెచ్ఎస్ ఓడేడు విద్యార్థిని కె.రమ్య, క్విజ్ పోటీల్లో జడ్పిహెచ్ఎస్ పోతారం విద్యార్థి బి.అభిలాష్ ప్రథమ స్థానాల్లో నిలిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మండల విద్యాధికారి ఎన్.హరిప్రసాద్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, గణిత దర్శిని పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం.పద్మాదేవి, కె.రాజేందర్, సంతోష్ తదితరులున్నారు.

## సిసి కెమరాలతో నేరాలు తగ్గుముఖం

**◆ముత్తారం ఎస్ఐ ఎన్.రవికుమార్**

**◆ 4 సిసి కెమరాల ఏర్పాటు**

ముత్తారం, ప్రభాతవార్త:



ఏదెనా నేరం జరిగినప్పుడు ఆ పరిధిలో సిసి కెమరాలు ఉంటే నేరస్తులను గుర్తించడం సులవవుతుందని, తద్వారా నేరాలు తగ్గుముఖం పడుతాయని ముత్తారం ఎస్ఐ ఎన్.రవికుమార్ అన్నారు. ముత్తారం మండలంలోని అడవీ శ్రీరాంపూర్ ఎక్స్ రోడ్డు వద్ద స్థానిక షాప్ ఓనర్స్ సహకారంతో ఏర్పాటు చేసిన 4 సిసి కెమరాలను ఎస్ఐ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రధాన సెంటర్లలో సిసి కెమరాలను ఏర్పాటు చేసుకోవాలని, ఇందుకు వ్యాపారులు, ప్రజలు సహకరించాలని అన్నారు. శాంతి భద్రతల కోసం పోలీసు శాఖ నిరంతరం పని చేస్తుందని, ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, వ్యాపారులు, ప్రజలున్నారు.

## ముడి సరుకుల సరఫరాకు ఆసక్తి గలవారు దరఖాస్తు సమర్పించాలి

### రామగుండం ఐటిఐ ప్రిన్సిపాల్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** ముడి సరుకుల సరఫరాకు ఆసక్తి గలవారు దరఖాస్తు సమర్పించాలని రామగుండం ఐటిఐ ప్రిన్సిపాల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐటిఐలోని వివిధ ట్రేడ్స్ లో అవసరమై ముడి సరుకుల 6 లక్షల 48 వేల రూపాయలతో కొనుగోలు చేయడానికి నిర్ణయించామని, 196 అంశాలకు సంబంధించిన ముడి సరుకులు ఒకే ప్యాకేజీలు సరఫరా చేసేందుకు ఆసక్తిగల సంస్థల నుంచి కొటేషన్ దరఖాస్తు ద్వారా ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఆసక్తి గల సరఫరాదారులు తమ కొటేషన్లను అందజేయాలని, ఇతర వివరాలకు రామగుండం ఐటిఐ ప్రిన్సిపల్ కార్యాలయం నందు సంప్రదించాలని ఐటిఐ ప్రిన్సిపల్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పగ పట్టిన పాము.. ఒకే నెలలో ఆరుసార్లు కాటు తప్పిన ప్రాణాపాయం

గొల్లపల్లి, ప్రభాతవార్త :



పాము పగబడుతుందా. వెంటాడి వేటాడి కాటేస్తుందా.. మనం గతంలో సినిమాలలో పాము పగబట్టిన సీన్స్ చూసాము. కానీ నిజ జీవితంలో అలాంటి సంఘటనలు ఉండవు పాము పగబడుతుందా అని ఇదంతా వట్టి బుర్రకతేనని కొట్టిపారేస్తారు. కానీ పాము పగ పట్టినట్లుగా ఒకే నెలలో ఒకే వ్యక్తికి ఆరుసార్లు కాటేసిన సంఘటన గొల్లపల్లి మండలంలో బయటపడింది. మండలంలోని బొంకూరు గ్రామానికి చెందిన ఐతం శ్రీకాంత్ వృత్తిరీత్యా కార్ డ్రైవర్ గత మూడు సంవత్సరాల క్రితం వివాహం జరగడంతో కుటుంబ సమేతంగా హైదరాబాదులో నివాసం ఉంటున్నాడు. కుటుంబ సమస్యల కారణాల వలన గత సంవత్సర కాలంగా స్వగ్రామంలో ఉంటున్న శ్రీకాంత్ ను గత నెలలో నాగుపాము 6 సార్లు కాటు వేసింది సకాలంలో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ సాయంతో జగిత్యాల ఆసుపత్రికి తరలించగా ప్రాణాలతో బయటపడ్డారు. శ్రీకాంత్ మాట్లాడుతూ స్నేహితులతో కలిసి పెళ్లిలకు వెళ్లిన పాము వెంట వస్తుందని దాంతో స్నేహితులు సైతం నీ వెంట ఉంటే పాము ఎప్పుడు వచ్చి ఎలా కాటు వేసేది తెలియదు అంటూ దూరంగా ఉంటున్నారని వాపోయారు. శని ఆదివారాలు మాత్రమే పాము కాటు వేసిందని బాత్రూం కి వెళ్ళిన సమయం లో మడమ క్రింద మాత్రమే కాటు వేసిందని తెలిపారు. పాము పగబట్టి ఉంటుందని స్థానిక పూజారుల వద్ద కూడా పూజలు చేసిన లాభం లేదని ఆ పాము మా వాళ్ళు ఏం చేస్తుందని భయంగా ఉంది అంటూ మా వాడిని పై వాడే కాపాడాలి అంటూ తల్లి రుక్మ కన్నీరు మున్నీరవుతున్నారు. మా కుటుంబ సభ్యులు ఎవరు కూడా పాములకు కానీ ఇతర ఏ జంతువులకు హాని చేయలేదని కొడుకుని పాము ఎందుకు వెంటాడుతుందో తెలియడం లేదని తల్లి రుక్మ వాపోయింది. గత నెలలో భవాని మాలలో ఉన్న సందర్భంలో పాము వెంటపడిన ఆ సమయంలో కాటు వేయలేదని కనిపించిన దూరంగా వెళ్లిందని శ్రీకాంత్ తెలిపారు. ఎప్పుడు ఏ సందర్భంలో పాము వచ్చి కాటు వేస్తుందని భయం భయంగా ఉందని నీకు అంత తెలిపారు. అసలే ఆర్థిక ఇబ్బందులలో ఉన్న తమకు పాము కాటు చికిత్సతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తల్లి రుక్మ కన్నీటి పర్యంతమయ్యారు.

## షాట్ పుట్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించిన కళాశాల విద్యార్థిని

ధర్మపురి,ప్రభాతవార్త.



ఉమ్మడి కరీంనగర్ జిల్లా అండర్ 19 అథ్లెటిక్స్ పోటీలో ధర్మపురి మండలంలోని మగ్గిడి ఆదర్శ కళాశాల విద్యార్థిని ఐశ్వర్య షాట్ పుట్ విభాగంలో పాల్గొని గోల్డ్ మెడల్ సాధించింది. ఐశ్వర్య మగ్గిడి కళాశాలలో సీఈసీ గ్రూప్ లో సెకండియర్ చదువుతుండగా చిన్నతనం నుండి క్రీడల్లో రాణిస్తుంది. గోల్డ్ మెడల్ సాధించిన ఐశ్వర్య హైదరాబాదులో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటుందని కళాశాల ప్రిన్సిపాల్ పద్మ తెలిపారు. ఈ సందర్భంగా ఐశ్వర్యను ప్రిన్సిపాల్ తో పాటు వైస్ ప్రిన్సిపాల్ మహేష్, ఫిజికల్ డైరెక్టర్ రాజేందర్, అధ్యాపకులు అభినందించారు.

## వైభవంగా తులసి కల్యాణోత్సవం

ధర్మపురి, ప్రభాత.వార్త





వైకుంఠ చతుర్దశి పర్వదినం సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ఆలయంలో గల శేషప్ప కళావేదికపై మంగళవారం రాత్రి గోధూళి ముహూర్తాన తులసి కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. శ్రీ వేణుగోపాల స్వామి ఉత్సవ మూర్తులను వేదికపై ఆసీనులను చేసి పూలమాలలతో అలంకరించారు. అనంతరం అర్చకులు,వేద పండితులు వేదమంత్రోత్స వాలతో స్వామివారి కళ్యాణాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో ఆలయాన్ని దర్శించుకుని కళ్యాణోత్స వంలో పాల్గొన్నారు కళ్యాణోత్స వం లో పాల్గొన్నారు.

## మంచల పెట్రోల్ బంక్ వెంటనే తొలగించాలని బిజెపి నాయకుల ర్యాలీ

### పేద ప్రజలకేన హైడ్రా...

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త



బిజెపి ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుండి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు . మున్సిపల్ మ్యానేజర్ గారికి వినతిపత్రం సమర్పించారు. నాయకులు మాట్లాడుతూ ఇది మున్సిపాలిటీ చేతగానితనం, అధికారుల పట్టిం పులేనితనం, పాలకవర్గాల అవినీతి వల్లే 100 కోట్లకు పైగా విలువ చేసే మున్సిపల్ భూమి అన్యాక్రాంతమైందని అన్నారు. 70 ఏళ్ల సమస్యను మున్సిపాలిటీ పరిష్కరించలేకపోతున్నదంటే పాలకవర్గాలు, అధికారుల్లో ఎంతటి నిరక్ష్యం. అవినీతి ఉన్నదో అర్థం చేసుకోవచ్చు అని విమర్శించారు. 1964లో వివాదం ఏర్పడినప్పటి నుంచి మున్సిపల్ పాలకవర్గాలు భూమిని స్వాధీనం చేసుకునే అంశంపై దృష్టిపెట్ట లేదు. బంక్ యాజమాన్యంతో కుమ్మక్కయి ఎన్నడూ పట్టించుకున్న దాఖలాలు లేవు.యావర్ రోడ్డు విస్తరణ నినాదం కేవలం ఎన్నికల హామీగానే మారిపోయిందని, రోడ్డు వెడల్పు లేక ఎంతోమంది రోడ్డు ప్రమాదాలకు గురై మృతి చెందుతున్న అధికార పార్టీ నాయకులు పట్టించుకోవడంలేదని బిజెపి నాయకుల ఆరోపించారు. వెంటనే బంక్ నీ మరియు కాంప్లెక్స్ నీ తొలగించాలని డిమాండ్ చేశారు లేని యడల బిజెపి మున్సిపల్ కార్యాలయం మరియు పెట్రోల్ బంక్ ముట్టడిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఏ సి ఎస్ రాజు, సీనియర్ నాయకులు సిపెల్లి రవీందర్, మాజీ అసెంబ్లీ కన్వీనర్ లింగంపేట్ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి, మాజీ బిజెపి పట్టణ అధ్యక్షుడు అంకర్ సుధాకర్, టకుర్ కిషోర్ సింగ్, బషెట్టి ప్రభాకర్, మాడిషెట్టి మల్లేశం, నవ్వోట్ సురేష్, బుర్ర ప్రమోద్, గొడిసెల నాగరాజు, బిట్టు, నరేష్, నల్ల నారాయణ రెడ్డి, ఎడమల వెంకట్ రెడ్డి, ఎర్ర శ్రీనివాస్ , వేముల సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావును పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ వెంట హైకోర్టు సీనియర్ న్యాయవాది రవీందర్ రావు ఉన్నారు.

# ధర్మపురి వార్త

## బ్రహ్మ పుష్కరిణిలో నేడు పంచ సహస్ర దీపాలంకరణ

ధర్మపురి,ప్రభాతవార్త

కార్తీక పౌర్ణమి సందర్భంగా ధర్మపురి క్షేత్రంలోని బ్రహ్మ పుష్కరిణి ( కోనేరు)లో బుధవారం సాయంత్రం పంచ సహస్ర దీపాలంకరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఈవో శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి రోజు కోనేరులో పంచ సహస్ర దీపాలంకరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఇట్టి కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అలాగే గోదావరి నదికి హారతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈవో తెలిపారు.

## విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు

ధర్మపురి, ప్రభాతవార్త.

ధర్మపురి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం టి



సాట్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మండలంలోని వివిధ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాస రచన, క్విజ్, ఉపన్యాస పోటీలను నిర్వహించారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఇట్టి పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను కనబరిచారు. కాగా వ్యాసరచన పోటీలో ధర్మపురి బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థి హర్షవర్ధన్ కు మొదటి బహుమతి లభించగా, ఉపన్యాస పోటీలో అదే పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి సిద్ధ సాయిరాజ్ కు లభించింది. అలాగే క్విజ్ పోటీలో నేరెళ్ల గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థి మణి కుమార్ కు మొదటి బహుమతి లభించింది. గెలుపొందిన విద్యార్థులను అభినందిస్తూ సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొంటారని నిర్వాహకులు. తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెంద్యాల మహేందర్, రాజారం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చల్ల జనార్ధన్, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గోదావరి నదికి వచ్చే భక్తులు అప్రమత్తంగా ఉండాలి

### సీఐ రామ్ నర్సింహారెడ్డి

ధర్మపురి, ప్రభాతవార్త



స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి వచ్చిన భక్తులు గోదావరి నదిలో స్నానం ఆచరించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని స్థానిక సీఐ రాం నర్సింహారెడ్డి సూచించారు. గోదావరి నదిలో లోతైన ప్రదేశాలకు వెళ్లకూడదని, మద్యం సేవించి నదిలోకి దిగకూడదని, చిన్నపిల్లలు, వృద్ధుల విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. విలువైన వస్తువులను నది వద్దకు తీసుకువెళ్లకూడదని, ఎవరైనా ప్రమాదంలో ఉన్నట్టు గమనిస్తే వెంటనే 100 నంబర్ కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అలాగే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సీఐ సూచించారు.

# ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వాసుదేవ రెడ్డి**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



ఆరుగాలం కష్టపడి పండించిన పంట తుఫాను తాకిడికి నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వ ఆదుకోవాలని అని సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మిల్కూరు వాసుదేవ రెడ్డి అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. అక్కడున్న రైతులతో వారు మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఖరీఫ్ సీజన్ లో ఐకెపి, ప్యాక్స్, డిసిఎంఎస్, హాకా సంస్థల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు సెంటర్లు ప్రారంభించి కొనుగోళ్ళు వేగవంతం చేయకపోవడం మూలంగా అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఒకవైపు మొంథా తుఫాన్ రైతులను తీవ్ర నష్టాలపాలు చేస్తే, కొద్దో గొప్పో చేతికి వచ్చిన పంట అమ్ముకుందామని వస్తే సెంటర్ నిర్వాహకులు అనేక కొర్రీలు పెడుతూ కొనుగోలు చేయడం లేదని, పక్షం రోజులుగా మార్కెట్ లోనే ధాన్యం కాపలా ఉంటున్నారని అన్నారు. తేమ పేరుతో కాంటాలు వేయకపోవడం మూలంగా అకాల వర్షాలతో ధాన్యాన్ని ఆరబోస్తూ కుప్పలు పోస్తూ ప్రతినిత్యం ఇబ్బందులు పడుతున్నారన్నారు. వాతావరణ శాఖ హెచ్చరిస్తున్నప్పటికి ప్రభుత్వ యంత్రాంగం కొనుగోలు వేగవంతం చేయకపోవడం శోచనీయమన్నారు. తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేస్తామని ప్రభుత్వ పెద్దలు చెప్పినప్పటికి ఆచరణలో పూర్తిగా విఫలమవుతున్నారన్నారు. తేమ శాతం సాకుతో కొనుగోల్లను నెమ్మదిగా చేస్తున్నారని, మార్కెట్ లో రైతులకు కనీస సౌకర్యాలు లేవన్నారు. టార్పాలిన్లు, మంచినీటి సౌకర్యం లేక రైతులు నానా అగచాట్లు పడుతున్నారన్నారు. ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని, లేని యెడల జిల్లా కలెక్టరేట్ ను, మంత్రి ఇంటిని ముట్టడిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా 30 వేల ఎకరాలకు పైగా పంట నేలపాలు అయిందన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో సర్వేలు త్వరితగతిన పూర్తి చేసి ఎకరానికి 50 వేల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కొప్పుల శంకర్, సైదాపూర్ మండల కార్యదర్శి గుండేటి వాసుదేవ్, నాయకులు కదిరె రమేష్, ఎండి. హుస్సేన్, రాజయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# వంగర విద్యార్థిని శ్రీ వర్షిత కుటుంబానికి స్వేరోస్ ఓదార్పు

- శిరీష ఆకినపల్లి ముఖ్య అతిథిగా పరామర్శ కార్యక్రమం
- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఫోన్‌లో కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

ఇటీవల వంగర గురుకులంలో ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందిన విద్యార్థిని వనం శ్రీ వర్షిత కుటుంబాన్ని స్వేరోస్ నెట్‌వర్క్ పరామర్శించింది. మన బహుజన సంస్కృతిని పరిచయం చేస్తూ స్వేరో పలకరింపు అనే కార్యక్రమం ద్వారా బాధిత కుటుంబాన్ని ఓదార్చింది. ఈ పరామర్శ కార్యక్రమంలో భాగంగా స్వేరోస్ నెట్‌వర్క్ ఫౌండర్ చైర్మన్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఫోన్ ద్వారా శ్రీ వర్షిత కుటుంబ సభ్యులతో మాట్లాడారు. వారికి ధైర్యం చెప్పి, తమ సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సీనియర్ స్వేరో, మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆకినపల్లి శిరీష మాట్లాడుతూ... శ్రీ వర్షిత కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు స్వేరోస్ అండగా ఉంటుందని, మరి ఏ కుటుంబంలోనూ ఇలాంటి బాధాకర



సంఘటనలు జరగకుండా ఉండేందుకు గట్టి పోరాటం చేస్తాం" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో కన్వీనర్ గడప రాజు, డివిజన్ ఉపాధ్యక్షులు ఎర్ర ప్రదీప్, సీనియర్ స్వేరోస్ వెంకన్న, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో మున్సిపల్ మాజీ చైర్మన్ అడ్వలా జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం యూసుఫ్ గూడ లో జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ ఎన్నికల ప్రచారం లో భాగంగా ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తెలంగాణ రాష్ట్ర రవాణా మరియు బిసి సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల కార్పొరేషన్ (టీఎస్ ఐఐసీ) చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి,ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఎ సంపత్ కుమార్, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య బి సి ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, యూసుఫ్ గూడ కార్పొరేటర్ గుర్రం సంజయ్ గౌడ్, తో కలిసి ప్రచారంలో హాజరైన జగిత్యాల తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ , స్థానిక నాయకులతో కలిసి యూసుఫ్ గూడ లో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారుఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ కి ఓటు వేసి బారి మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# ఆయిల్ ఫామ్ తోటలతో అధిక లాభాలు

**జిల్లా ఉద్యాన శాఖ అధికారి శ్యాంప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఆయిల్ ఫామ్ తోటలు రైతులు సాగు చేస్తే అధిక లాభాలు పొందుతారని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జి శ్యాం ప్రసాద్ పేర్కొన్నారు జగిత్యాల్ రూరల్ మండలంలోని అంతర్గామ్ గ్రామంలో మంగళవారం ఆయిల్ పామ్ తోటలను జగిత్యాల్ జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి జి. శ్యాంప్రసాద్,జగిత్యాల్ నియోజకవర్గ ఉద్యాన అధికారి కె. స్వాతి,లోహియా ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధులు పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయిల్ పామ్ తోటల్లో వచ్చే చీడ పీడలు, తెగుళ్ళు, పోషక లోపాలను గుర్తించడం మరియు వాటి యాజమాన్య పద్ధతులు శ్యామ్ ప్రసాద్ వివరించారు.ప్రస్తుతం తోటలలో బోరాన్ లోపం ఉందని, ప్రతి చెట్టుకు 100 గ్రాములు బోరాన్ వేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ,జిల్లా ఉద్యాన అధికారి జి. శ్యామ్ ప్రసాద్, నియోజకవర్గ ఉద్యాన అధికారి రీ. స్వాతి,ఉద్యాన విస్తరణ అధికార్లు అన్వేష్,అనిల్, లోహియా కంపెనీ మేనేజర్ విజయభరత్, క్షేత్ర సిబ్బంది రమణ, అంబారి పేట, అంతర్గం గ్రామ ఆయిల్ పామ్ రైతులు పాల్గొన్నారు.



# అకాల వర్షాలతో రైతులు అతలాకుతలం

◆కొనుగోలు కేంద్రాలలో తార్పాలిన్లు లేక ఇబ్బందులు పడుతున్న రైతులు

◆తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేయాలని కోరుతున్న రైతులు

వేములవాడ టౌన్, ప్రభాతవా





అకాల వర్షాలు రైతుల జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. రైతు కొనుగోలు కేంద్రాలలో సరైన వసతులు లేకపోవడంతో వర్షాలు పడ్డప్పుడు వడ్లు నీటిలో తడిసిపోవడం, నాణ్యత కోల్పోవడం, కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కుప్పలు తడిసిపోవడం వంటివి జరుగుతున్నాయి. పంటలు కోతకు వచ్చే సమయంలో అకాల వర్షాలు కురవడం వల్ల ధాన్యం గింజలు తడిసి రంగు మారిపోతున్నాయి. కొన్ని సందర్భాల్లో, నీరు నిలిచిపోవడం వల్ల పంటలు పూర్తిగా నష్టపోతున్నాయి. మంగళవారం ఉదయం వేములవాడ పట్టణంలో కురిసిన అకాల వర్షంతో బాలానగర్, చెక్కపల్లి నూకలమర్రి, తదితర గ్రామాలలోని వడ్ల కొనుగోలు కేంద్రాలలో రైతులకు టార్పాలిన్ కవర్లు అందుబాటులో లేక కొనుగోలు కేంద్రాలలోని వరి దాన్యం తడిసి ముద్దయింది. రైతులకు వడ్ల కొనుగోలు కేంద్రాల్లో సరైన సౌకర్యాలు కల్పించలేక టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచలేక, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయలేక ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రైతు రాజ్యం అని చెప్పుకునే ప్రభుత్వం స్పందించి, రైతులకు వడ్ల కొనుగోలు కేంద్రాలలో సరైన సౌకర్యాలతో పాటు టార్పలిన్ కవర్లు అందుబాటులో ఉంచి, తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

# కొనుగోలు కేంద్రాలు సక్రమంగా నిర్వహించాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు సక్రమంగా నిర్వహించాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గరిమ అగ్రవాల్ నిర్వాహకుల ను ఆదేశిం చారు.మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణంలో నిర్వహిస్తున్న ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు.కేంద్రంలో ధాన్యం కుప్పలు,కొనుగోళ్లను పరిశీలించారు.రైతులకు అన్ని వసతులు కల్పించాలని పేర్కొన్నారు.తేమ శాతం వచ్చిన రైతుల ధాన్యాన్ని వెంటనే తూకం వేసి సంబంధిత మిల్లుకు లారీలా ద్వారా తరలించాలని అధికారులకు సూచించారు.తూకం ఎలాంటి తేడాలు రాకుండా నిర్వాహకులు చూడాలని ఆదేశించారు.దళారుల వద్ద రైతు మోసపోకుండా కేంద్రములో ధాన్యం విక్రయించి మద్దతు ధరను పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రసాద్,మహేందర్ రెడ్డి,ఏ పి ఎం లతా మంగేశ్వరి ఉన్నారు.

## రహదారిపై గల గుంతలను పూడ్చాలని ఆర్అండ్ బి ఈ ఈ కి ఓరుగంటి భార్గవ రామ్ ఫిర్యాదు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





జగిత్యాల నుండి ధర్మారం వైపు వెళ్లే ఆర్ అండ్ బి రహదారి పూర్తిగా గుంతల మయమై ప్రమాదాలు జరుగుతూ పున్నాయనీ వెంటనే వాటిని వెంటనే పూడ్చాలని జగిత్యాల ఆర్ అండ్ బి ఈ ఈ కి జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర శాఖ ప్రచార కార్యదర్శి ఓరగంటి భార్గవ రామ్ మంగళవారం ఫిర్యాదు చేశాడు ప్రజల ప్రాణాలు పోతున్న ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ పట్టించుకోవడం లేదు కొన్ని గుంతలకు సంబంధించిన ఫోటోలను వాట్సాప్ ద్వారా ఆర్ అండ్ బి ఈ ఈ కి పంపించడం జరిగిందని వెంటనే గుంతలను స్పీడ్ బ్రేకర్లను సరి చేసి గ్రామాల సరిహద్దు నుండి చివరి వరకు ప్రజల మేలు కొరకు స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేసి వాహనదారులకు గ్రామాలు దాటేవరకు వాహనాలను స్పీడు తగ్గించి వెళ్లాలని హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేసి ప్రజల ప్రాణాలకు భరోసా కల్పించాలన్నారు జగిత్యాల పట్టణ గొల్లపల్లి రోడ్డు లో ఉన్న రహదారి మీద పారుతున్న మురుగునీరు రోడ్డుమీదికి రాకుండా డ్రైనేజీ నిర్మించి రోడ్డుకు భద్రత కల్పించాలని ఆర్ అండ్ ఈ ఈ కి జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర శాఖ ప్రచార కార్యదర్శి ఓరగంటి భార్గవ రామ్ ఫిర్యాదు చేశారు.

## బీసీ రిజర్వేషన్ నుకై అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్ కు బీసీ నేతల జాక్ వినతిపత్రం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




బీసీ నేతలు వినూత్న రీతిలో నినాదాలు చేస్తూ మాకెంతో మాకు మావాట.! మీకెంతో మీకూ మీవాట..! అనే నినాదాలు చేస్తూ జగిత్యాల అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్ కు బీసీ నేతలు బీసీ ఎస్సి ఎస్టీ జాక్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం జాక్ నాయకులు మాట్లాడుతూ విద్య ఉద్యోగ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు అయ్యే విదంగా కేంద్ర ప్రభుత్వం కృషి చేసి రాబోయే పార్లమెంట్ శీతకాల సమావేశాల్లో బీసీ బిల్లును ఆర్టికల్ 9 షెడ్యూల్డ్ లో చేర్చి అమలు చేయానిలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్నా ఎంపీలు పూర్తి స్థాయిలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి బీసీలకు జరుగుతున్నా అన్యాయం పై వివరించి బీసీ బిల్లు అమలు అయ్యో విదంగా రాష్ట్ర ఎంపీలు కృషి చేయాలనీ జాక్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో జాక్ నాయకులు మనాల కిషన్, పడాల శ్రీనివాస్, గొల్లపల్లి శ్రీకాంత్ గౌడ్, భార్గవ్, చింతల గంగాధర్, సల్లూరి రాజు గౌడ్, పాలోజీ సత్తయ్య, పెండం గంగాధర్, గాజుల శ్రీనివాస్, మర్రిపల్లి నారాయణ,గంగిపల్లి శేఖర్, పెద్దం చిన్నగంగాధర్, గంగిపెల్లి వేణు మాధవ్, శివ , ఊపేంద్ర ,గంగరాజం,నర్స న్న,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్య స్వామికి అభిషేకాలు

ఖమ్మం కల్చరల్ నవంబర్ 4 ప్రభాతవార్త:

ఖమ్మం ట్రంక్ రోడ్ లో గల గుంటు మల్లేశ్వర స్వామి దేవాలయంలో కొలువైన సుబ్రహ్మణ్యస్వామి కి భక్తులు అభిషేకాలు జరిపారు. కార్తిక మాసం మంగళవారం సుబ్రహ్మణ్య స్వామికి అభిషేకాలు జరపడం పూజలు చేయడం ఆనవాయితీ. సుబ్రహ్మణ్యస్వామి విగ్రహానికి పాలతో అభిషేకం చేసి అనంతరం పుష్పాలంకరణ చేశారు. అర్చకులు దాములూరి కృష్ణ శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు భక్తులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు

## ప్రభుత్వం ఉత్తర్వుల ప్రకారమే ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జీవో ఎంఎస్ నెంబర్ 25 , 2021 ఆగస్టు 12 ప్రకారం ప్రకారం ప్రభుత్వ పాఠశాలలో సంఖ్యా పరంగా , మీడియంల వారిగా ఉపాధ్యా యుల సర్దుబాటు చేయాలని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి రాము కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో ఎంఎస్ నెంబర్ 25 ప్రకారం కాకుండా కమిషనర్ కార్యాలయం నుండి విభిన్నంగా ఉత్తర్వులు వచ్చినందున, ఉపాధ్యాయుల సర్దుబాటు జీవో 25 ప్రకారం సర్దుబాటు చేయాలని వారన్నారు.

## ఓదెల రైల్వే స్టేషన్ ను సందర్శించిన డిఆర్ఎం గోపాలకృష్ణన్

ఓదెల, ప్రభాతవార్త:





ఓదెల రైల్వే స్టేషన్ కు మంగళవారం వచ్చిన రైల్వే డిఆర్ఎం ( డివిజనల్ రైల్వే మేనేజర్) గోపాల కృష్ణన్ కు గ్రామ ప్రజలు, నాయకులు శాలువాతో సన్మానం చేసి ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి చిత్రపటాన్ని అందజేశారు ఓదెల రైల్వే స్టేషన్లో ఉన్నటువంటి సమస్యల గురించి తెలిపారు అలాగే రైల్వే స్టేషన్ ఆదాయం సంవత్స రానికి దాదాపు 50 లక్షల పైచిలుకు ఆదాయం ఉందని కావున రైల్వే స్టేషన్లో కాంట్రాక్టు టికెట్ విధానాన్ని తీసివేయాలని ఈ రైల్వేస్టేషన్ ను రైల్వే బోర్డు తమ ఆధీనంలోకి తీసుకొని ఈ రైల్వే స్టేషన్ ని అభివృద్ధి చేయాలని స్టేషన్లో కనీస వసతులు ప్రయాణికులకు లేవని షెడ్స్, మరుగుదొడ్లు, స్ట్రీట్ లైట్స్, ప్రయాణికులకు మంచినీటి సౌకర్యం, కుర్చీలు, రైల్వే లూబ్లైన్లు, రైల్వే ప్లాట్ ఫారం రెండు పక్కల 30 ఫీట్ల సిసి రోడ్డు వేయాలని రైల్వే స్టేషన్ లో మెరుగైన వసతులు ఏర్పాటు చేయాలని అన్నారు అలాగే తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద దేవాలయాల్లో ఒకటి పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం ఉందని దేవస్థానానికి దాదాపు మహారాష్ట్ర, కర్ణాటక, చత్తీస్గడ్, ఆంధ్ర ప్రదేశ్ వివిధ రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వస్తారని కావున ఓదెల రైల్వే స్టేషన్లో కరీంనగర్ టు తిరుపతి ఎక్స్ప్రెస్ , దానాపూర్ అండమాన్ ట్రైన్ లకు హాల్టింగ్, జిటి ఎక్స్ప్రెస్ హాల్టింగ్ చేయాలని జిటి ఎక్స్ప్రెస్ ఓదెలలో చేయడం వలన రవాణా సౌకర్యం పెరిగి శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయానికి ఢిల్లీ నుండి తమిళనాడు రాష్ట్రం వరకు భక్తులు రాకపోకలు అధికంగా ఉంటుందని ఈ ముఖ్యమైన ఎక్స్ప్రెస్ రైలు హాల్టింకు ప్రత్యేకించి డిఆర్ఎం గోపాలకృష్ణ ను ప్రత్యేక చొరవ తీసుకొని కృషి చేయాలని వినతి పత్రం అందజేసి కోరారు అలాగే ఎల్ సి 32 గేటు (తారకరామ కాలనీ)వద్ద రైల్వే గేటు ఎప్పటికీ రిపేరు వస్తుందని దానిని పూర్తిస్థాయిలో మరమ్మత్ చేయాలని డాక్టర్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు వినతి పత్రం అందజేసినారు అనంతరం రైల్వే డిఆర్ఎం స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించినారు ఈ సమస్యల పైన డిఎంఆర్ సానుకూలంగా స్పందించారని స్థానిక నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు కారంగుల శ్రీనివాస్, స్థానిక నాయకులు తాటికొండ కృష్ణమాచారి, అల్లంకి శేషుమూర్తి, మెరుగు సారంగం, తీర్థాల కుమారస్వామి,దాత రాకేష్ పటేల్ ,రామినేని రాజేంద్రప్రసాద్, ముంజాల మధు, డాక్టర్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు,తాటికొండ వెంకటేశ్వర్లు,రాచర్ల అశోక్, శాతాల్ల కుమార్ , కుక్కల కృష్ణ, క్యాతం సాయి గ్రామ ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు

## వీఆర్ఏ వ్యవస్థను పునరుద్ధరించాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డికి వినతి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి ని కలిసి వి ఆర్ ఎ వ్యవస్థను పునరుద్ధరించాలని మంగళవారం వినతి పత్రం అందజేశారుమాజీమంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతోని గ్రామీణ రెవెన్యూ వ్యవస్థ మరింత బలోపేతం చేయడానికి రెవెన్యూ రికార్డ్స్ అమలుకు సంబంధించి గాని గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వ పరంగా పర్యవేక్షణ చేపట్టడానికి రెవెన్యూ అధికార యంత్రాంగం బలోపేతం అవుతుంది అని చెప్పక తప్పదు గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వం అంటే రెవెన్యూ అధికార యంత్రాంగం ప్రకృతి వైపరీత్యాలు అకాల వర్షాలు అకాల వర్షాలతోని పంటలు నేలకొరిగిపోవడం తుఫాన్ ప్రభావితం తోని ప్రజానీకం గ్రామీణ ప్రాంత ఇబ్బందులు కావడం ఇటువంటి పరిస్థితులలో గ్రామ ప్రజలను ఆదుకోవడానికి అండగా ఉండవలసింది రెవెన్యూ యంత్రాంగం గత ప్రభుత్వం రెవెన్యూ అధికార యంత్రాంగాన్ని సమీక్షి ంచడంలో భాగంగా ధరణి తెరపైకి తేవడం జరిగిందో ధరణితో భూ రికార్డులు అన్నీ కూడా తారు మారు అయ్యాయి భూ రికార్డులు తారు మారు అవడంతోని ఎవరి యాజమాన్యం హక్కు ఎవరు కలిగి ఉన్నారు అని కూడా అది వివాదాస్పదం అయిందిగ్రామీణ ప్రాంతంలో ఉన్నటువంటి రెవెన్యూ అధికార యంత్రాంగం విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ గాని విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్లు కానీ మీరు ఒక విధంగా రెవెన్యూ శాఖ అనే కాకుండా ప్రభుత్వానికి మూల స్తంభాలు గ్రామస్థాయిలో విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ పాలనకు మూల స్తంభాలు ఎవరికి ఆపద వచ్చినా కండ్ల ముందు కనబడేది వి ఆర్ ఎ విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ఈ రోజు జు ళి తి పోస్టులు రద్దు కావడంతోని గ్రామస్థాయిలో ప్రభుత్వపరంగా బాధ్యత అనేది ఎవరికి లేకుండా అయ్యింది

## కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమంపై నెలవారి సమీక్షా

పెద్దపల్లి, ప్రభాతవార్త:

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమంపై నెలవారీ సమీక్షా సమావేశాన్ని పురుష ఆరోగ్య కార్యకర్తలకు, ల్యాబ్ టెక్నీషియన్‌లకు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ మాట్లాడుతూ ఆరోగ్య కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పర్యటించి, జ్వరాలు ఉన్న వారికి రక్త నమూనాలను సేకరించాలని తెలిపారు. అనుమానితులకు మలేరియా, డెంగ్యూ రాపిడ్ టెస్టులు చేయాలని సూచించారు. డ్రై డే ఫ్రై డే కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ల్యాబ్ టెక్నీషియన్‌లు ఆరోగ్య కేంద్రాలలో వివిధ వ్యాధుల నిర్ధారణకు అవసరమైన రక్త నమూనాలను సేకరించి, తగిన జాగ్రత్తలతో టీ హబ్ డయాగ్నొస్టిక్ సెంటర్, పెద్దపల్లికి పంపించాలని ఆదేశించారు. వారి ల్యాబ్‌లలోని పరికరాలు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో నిర్ధారించుకోవాలని సూచించారు. అవసరమైన రీయాజెంట్లు అందుబాటులో ఉండేలా ఇండెంట్లు పెట్టి, సమయపాలనతో విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ బి.శ్రీరాములు, సిహెచ్ఓ ఉమా మహేశ్వర్, ఇతర వైద్య సిబ్బంది ఉన్నారు.

## గుండెపోటుతో రైతు మృతి

కోనరావుపేటరూరల్, ప్రభాత వార్త:

వ్యవసాయ పనులకు వెళ్లి గుండెపోటు రావడంతో ఓ రైతు అక్కడిక్కడే మృతిచెందిన ఘటన మండలంలోని నిజామాబాద్ గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపివివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బొల్లారం మొండయ్య (65) ఆనే వ్యక్తి వ్యవసాయం పనిచేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతునే రోజువారి పనులనునిర్వహిస్తున్నాడు. ఈక్రమంలో తన వ్యవసాయ క్షేత్రం వద్ద పొలంను ట్రాక్టర్తో దున్నించేందుకు వెళ్లాడు. మధ్యాహ్నం కావడంతో ట్రాక్టర్ డ్రైవర్ భోజనం చేసి వస్తానని చెప్పి ఇంటికి వెళ్లిపోయాడు. డ్రైవర్ వచ్చే వరకు అక్కడే ఉత్నన కుమారుడి సమాధిపై కూర్చొని మొండయ్య విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఇదే క్రమంలో ఆకస్మాత్తుగా గుండెపోటుకు గురై కుప్పకూలిపోయాడు. కాగా అటుగా వచ్చిన గొర్రెల కాపారులు, పొలం దున్నేందుకు తిరిగి వచ్చిన ట్రాక్టర్ డ్రైవర్చూసేసరికి మొండయ్య విగతజీవిగా పడిఉన్నాడు. ఎంత పిలిచిన లేవకపోవడంతో గ్రామస్తులకు, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకొని చూసేసరికి మృతిచెంది ఉన్నాడు. దీంతోఅప్పటిదాక పనులు చేస్తూ ఉన్న ఇంటి పెద్ద ఒక్కసారిగా మృతిచెందడంతో కుటుంబంలో విషాదం నెలకొంది. మృతుడికి భార్య లచ్చవ్వ, కూతురు పద్మ ఉన్నారు.